TS RTC STAFF & WORKERS FEDERATION
TSRTC
SWF-CITU

తెలంగాణ ఆర్టీసీ కార్మికుడు

మాసపత్రిక

కార్మికుల గుండెచప్పుడు...

సంపుటి : 10 సంచిక : 7 | మే, జూన్, జులై, 2024 | మాసపత్రిక | వెల: రూ. 15/- | హైదరాబాద్
Volume : 10 Issue : 7 | MAY, JUNE, JULY, 2024 | Monthly | Price : Rs.15/- | Hyderabad

ప్రపంచ కార్మికులారా.. ఏకం కండి..!



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే శుభాకాంక్షలు

కుడిదల గంగాధర్ మరియు శ్రీలత గార్ల ప్రియమైన కుమార్తెకు మీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆనందం మరియు ప్రేమ నిండిన శుభాకాంక్షలు!



ఈ పత్రిక మీ కోసమే కాదు
మీ కుటుంబ సభ్యుల
కోసం కూడా !

తెలంగాణ ఆర్టిసి కార్మికుడు
కార్మికుల గుండె చప్పుడు
మాసపత్రిక



సంపాదకీయం

ఎడిటోరియల్ బోర్డ్
: ఎడిటర్ :
వీరాంజనేయులు
బోర్డు మెంబర్స్
వి.ఎస్.రావు, జి.లింగమూర్తి
పి.రవీందర్‌రెడ్డి
ఎ.వి.రావు, కె.గంగాధర్
కె.ఎస్.రెడ్డి, రాపెల్లి రాజయ్య
ఎస్.బి.బి. చారి
మేనేజీరియల్ బోర్డ్
మేనేజర్ : కె.భిక్షపతిగౌడ్
సభ్యులు
సిహెచ్.రాంచందర్
ఎ.వెంకటేశ్వర్లు
ఎం. ప్రభాకర్, సుధాకర్
పూస చంద్రప్రకాష్
ఫొటోలు
మధుసూదన్

తెలంగాణ
ఆర్టీసి కార్మికుడు
నండూరి ప్రసాదరావు భవన్,
1-7-130/5,
రిసాల్ ఖుర్షిద్ జాహి,
జమిస్తాన్‌పూర్,
హైదరాబాద్-20,
ఫోన్ : 040-27611974
rtckarmikudu2022@gmail.com

ఎన్నికలు - ఫలితాలు - వాస్తవాలు

18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. మూడవసారి మోదీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు మంత్రులలో వారి శాఖలలో పెద్దగా మార్పులేవీ లేవు! దీన్నే చాలా మంది మోదీ 3.0 గా నామకరణం చేస్తున్నారు! గత రెండుసార్లు బిజెపి పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించి మోదీ ప్రధాని అయ్యారు! కానీ ఇప్పుడు చంద్రబాబు, నితీష్ బాబుల సహకారంతో మాత్రమే ప్రధాని కాగలిగారు! మరి అలాంటప్పుడు మోదీ 3.0 అనటంలో ఔచిత్యం లేదేమో!

ఈ ఎన్నికల్లో కొన్ని గుర్తించదగ్గ పరిణామాలు జరిగాయి! మోదీ అజేయుడు కాదన్న వాస్తవం బయట పడింది! అయిపోయిందనుకున్న కాంగ్రెస్ పునరుత్తేజితమయ్యింది! 400 సీట్లు దాటుతాయని, తద్వారా రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవచ్చునన్న బిజెపి ఆశలు గల్లంతయ్యాయి! బలమైన సంఖ్య గల ప్రతిపక్షం ఏర్పడింది! మునపటిలా ప్రతిపక్షాన్ని, గెంటేసి చట్టాలు చేసుకోవటం సులభం కాదు! ఇవన్నీ సానుకూలాంశాలే!

ఐతే ప్రతికూలాంశాలు కూడా తగిన మోతాదులోనే ఉన్నాయి. మోదీ, మళ్ళీ ప్రధాని అయ్యారు. పాత మంత్రులే అవే శాఖలలో కొనసాగుతున్నారు! ఆర్థిక, పారిశ్రామిక విధానాల అమలుతో అధికారపార్టీకి, ప్రతిపక్షంలోని అనేక పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నది! కార్మిక వర్గం తరఫున నికరంగా నిలబడే వామపక్ష పార్టీలకు వచ్చిన సీట్లు రెండంకెలు దాటలేదు! ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో, ఇక్కడి కార్మికవర్గ కేంద్రాలలో బిజెపి ఓట్లు, సీట్లు పెరిగాయి. ఇదెంతో ఆందోళనకరం!

దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న తమ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి కార్మిక కేంద్రాలలో ఓట్లు, సీట్లు పెరగటం అంటే, అది ఆత్మహత్యా సదృశ్యం! ఒక ఒక పక్క రైతాంగ ఉద్యమాలు ఎగిసిపడ్డ చోట బిజెపి ఓడిపోయింది! కార్మిక వర్గం ముందున్న సవాళ్ళు అర్థం చేసుకోవాల్సిన తరుణమిదే!

ఆర్టీసీలు ఉన్నందున, వాటి ద్వారా ఎన్నికల్లో ప్రయోజనం పొంది అధికారంలోకి వచ్చిన పార్టీలు, ఆర్టీసీకి నిధులు సమకూర్చటం లేదు! కానీ వందల కోట్ల రూపాయలు సబ్సిడీలు పెట్టుబడిదారులకు విద్యుత్ వాహనాల పేరిట సమకూర్చుతున్నారు. ప్రైవేటు ఆపరేటర్లకు అడగని వరాలు కురిపిస్తున్నారు కానీ, 24 గంటలు రోడ్లపై చెమటనూ, రక్తాన్నీ ధారపోస్తున్న రవాణా కార్మికులు, తమ జీతాలు పెంచమంటేనో, హక్కులు కాపాడమంటేనో, పనిభారాన్ని తగ్గించమంటేనో దేశద్రోహులైపోతున్నారు!

అందుకే రవాణా రంగ కార్మికులు తాము చూస్తున్న రంగుల కళ్ళాద్దాలు తీసి చూడాల్సిన సమయం వచ్చింది. తాను చేస్తున్న పని, పొందుతున్న వేతనాలు, హక్కులు కుటుంబ జీవితం మొదలగునవి దెబ్బతీస్తున్నదెవరో, కాపాడుతున్నదెవరో అన్న వాస్తవంలో నుండి ప్రభుత్వ విధానాలను పరిశీలించటమే మన ముందున్న లక్ష్యం.

- మీ ఎడిటర్



అవినీతి నిర్మూలనకు అదేదో కొత్త యాప్ వస్తుందట. జాగ్రత్తగా ఉండు.









పాఠక మహాశయులకు విజప్తి

నమస్కారములు...

తెలంగాణా ఆర్టీసీలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రచురిస్తున్న "ఆర్టీసీ కార్మికుడు" పత్రిక మీ ఆదరణకు ఎంతగానో నోచుకున్నది. అయితే కొద్ది నెలలుగా పత్రికను సకాలంలో మీకు అందించలేక పోతున్నాము. కరోనా తర్వాత అనేక పత్రికలు మూతపడ్డాయి. పేపరు, ప్రింటింగ్ ధరల పెరుగుదలతో పాటు మానవవనరులు, మూలధనం కొరత లాంటివి ఇందుకు కారణం. ఇవే కారణాలు "ఆర్టీసీ కార్మికుడు"కి కూడా ఆటంకాలుగా మారుతున్నాయి. అన్నింటినీ మించి ఆర్థిక ఇబ్బందులు మమ్మల్ని కుదిపేస్తున్నాయి! ఆర్టీసీ కార్మికులే నడిపిస్తున్న పత్రిక మనుగడ ప్రమాదంలో పడింది.

ఏదేమైనా తెలంగాణ ఆర్టీసీ కార్మికుల గుండె చప్పుడుగా పత్రికను కొనసాగించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నిర్ణయించింది. కొంతైనా ఉపశమనం పొందేందుకు పత్రిక విడికాపీని రూ.15/-లకు, సంవత్సర చందా 150/- లకు, జీవితచందా రూ.1500/- పెంచాలని పత్రిక యాజమాన్యం నిర్ణయించింది. మా ఆర్థిక పరిస్థితిని దృష్టితో పెట్టుకుని, పత్రికను ఆశీర్వదించాలని కోరుతున్నాము. పత్రిక మీ చేతికి రాగానే క్యూఆర్ కోడును స్కాన్ చేసి సంవత్సరచందారులుగా చందాలు చెల్లించి పత్రికను నిర్విఘ్నంగా నడిపేందుకు తోడ్పడుతారని ఆశిస్తున్నాము.

సంవత్సరానికి చందా రూ.150/- జీవిత చందా రూ.1,500/-

(వీరాంజనేయులు) ఎడిటర్ - **(కె.బిక్షపతి గౌడ్)** మేనేజర్

లోపలి పేజీల్లో..

సూచిక

సంపుటి : 10 సంచిక : 7

వెల : రూ.15/-

మే, జూన్, జులై - 2024

కవర్‌స్టోరీ	5	సందేహాలు-సమాధానాలు	17
మహబూబ్‌నగర్ రీజియన్	8	సెటైర్	18
ఖమ్మం రీజియన్	9	ప్రత్యేకాంశం	20
వరంగల్ రీజియన్	10	సభలు-సమావేశాలు	22
ఆందోళనలు-పోరాటాలు	11	రిప్రజంటేషన్	23
అడుగుజాడలు	14	అభినందనలు	24
సర్క్యులర్ సమాచారం	16	కవితలు	30

ప్రపంచ గతినే మార్చిన 'మేడే'



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని' మహాకవి శ్రీశ్రీ అన్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే.ఆ శ్రమే దోపిడీకి గురైనప్పుడు ఏమవుతుంది? కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయి.అమెరికాలోని కార్మికులనే కాక ప్రపంచ కార్మికులందరినీ ప్రభావితం చేసిన చికాగో హే మార్కెట్ సంఘటన ఇందుకు నిదర్శనం.ఈ ఘటనే మేడేగా చరిత్రలో నిలిచిపోయింది. అయితే ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం డిమాండ్‌తో 1886, మే1న 40వేల మంది కార్మికులు నిరసన చేపట్టారు. నేటికి 138 ఏండ్ల క్రితం అమెరికాలోని చికాగో నగర కార్మికులు ఎనిమిది గంటల పనిదినం కోసం చారిత్రాత్మక పోరాటానికి నాంది పలికారు. ఆ రోజుల్లో పని గంటలకు ఏ నియమమూ లేదు. పొద్దు పొడిచింది మొదలు చీకటయ్యే దాకా కార్మికులు కార్ఖానాల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటూ వుండేవాళ్లు.ప్రారంభ దినాల్లో అమెరికాలో కార్మికులు రోజుకు 12 నుండి 18 గంటల వరకూ శ్రమించేవారు. అత్యధిక కార్మికులు చిన్న వయసులోనే ప్రమాదకరమైన రోగాల బారినపడి చనిపోయేవారు కూడా. దీనికి వ్యతిరేకంగా పోరాడిన కార్మికులపై ప్రయివేటు గూండాలు,పోలీసులు,సైన్యంతో దాడులు చేయించేవాళ్లు.పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. అయితే నిర్బంధం నుంచే ప్రతిఘటన పుడుతుంది.ఆ ప్రతిఘటన పోరాట కాంక్ష అలలను సష్టిస్తుంది.అందుకే అమెరికా కార్మికయోధులు పోరు మార్గాన్ని ఎంచుకున్నారు.



1877 నుంచి 1886 వరకూ ఇక్కడి కార్మికులు దేశవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినపు డిమాండ్ పై ఏకం కావడం,సంఘటితం కావడం ప్రారంభించారు.1886లో అమెరికా అంతటా కార్మికులు ఎనిమిది గంటల కమిటీలు ఏర్పాటు చేసుకున్నారు.మే 1న కార్మికులందరూ తమ పని ముట్లను పక్కన పెట్టి రోడ్ల మీదికి పోవాలని, ఎనిమిది గంటల పనిదినపు నినాదాన్ని హోరెత్తించాలని చికాగో కార్మికులు నిర్ణయించుకొని అమెరికా అంతటా లక్షలాది కార్మికులు ఒకేసారి సమ్మె ప్రారంభించారు.ఈ సమ్మెలో 11 వేల ఫ్యాక్టరీలకు చెందిన కనీసం 3 లక్షల 80 వేల మంది కార్మికులు పాల్గొన్నారు.చికాగో నగర దరిదాపుల్లోని రైలు రవాణా మార్గమంతా స్థంభించి పోయింది. చికాగోలోని అత్యధిక కార్ఖానాలూ,వర్క్ షాపులూ బందయ్యాయి. నగరంలోని ప్రధాన మార్గమైన మిషిగన్ ఎవెన్యూపై అల్బర్ట్ పార్సన్స్ నాయకత్వంలో కార్మికులు ఒక భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పెరుగుతున్న కార్మికుల బలం,వాళ్ల నాయకుల తొణకని సంకల్పంతో భయభ్రాంతులైన పారిశ్రామిక వేత్తలు కార్మికులపై నిరంతరాయంగా దాడులు చేసే ఎత్తుగడలు అవలంబించారు. అప్పుడు పెట్టుబడిదారుల యాజమాన్యంలోని మొత్తం పత్రికలన్నీ 'ఎర్ర' ప్రమాదం గురించి మొత్తుకున్నాయి. పెట్టుబడిదారులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా పోలీసులను,సాయుధ బలగాలనూ పిలిపించి మోహరింపజేశారు. వీరితోపాటు కుఖ్యాత పింకర్టన్ ఏజెన్సీకి చెందిన గూండాలను కూడా సాయుధం చేసి కార్మికులపై దాడులు చేయడానికి సర్వసన్నద్ధంగా ఉంచి పెట్టుబడిదారులు అత్యవసర స్థితిని ప్రకటించారు. మే 3న మైకార్మిక్ హార్వెస్టింగ్ మెషీన్ కంపెనీ కార్మికులు తమ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయినపుడు నగర పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతకు చేరుకున్నాయి. కార్మికులు ప్రతిఘటనా సభ ప్రారంభించగానే నిరాయుధ కార్మికులపై తూటాలు కురిపించ

బడ్డాయి.నలుగురు కార్మికులు చని పోయారు. చాలా మంది గాయ పడ్డారు. ఆ తర్వాతి రోజు కూడా కార్మిక బందాలపై దాడులు కొనసాగాయి.

ఈ క్రూరమైన పోలీసు నిర్బంధానికి వ్యతిరేకంగా మే 4వ తేదీ రాత్రి చికాగో నగర ప్రధాన మార్కెట్ అయిన హే మార్కెట్ స్క్వేర్ వద్ద ఒక ప్రజా సభ జరిగింది. దీంతో పిచ్చెక్కిన పోలీసులు మార్కెట్‌ను నాలుగు వైపులా చుట్టుముట్టి సభికుల పైకి విచక్షణా రహితంగా కాల్పులు జరపడం మొదలు పెట్టారు. పారిపోవడానికి ప్రయత్నించిన వాళ్ల పైనా తూటాల,లాఠీల వర్షం కురిపించారు. దీంతో ఆరుగురు కార్మికులు చనిపోయారు.రెండు వందలకు పైగా గాయపడ్డారు.కార్మికులు తమ నెత్తుటితో ఎరుపెక్కిన ఒంటిమీది బట్టలను ఎగిరేసి దానిని కార్మికుల ఎర్రజెండాగా మలిచారు.తర్వాతి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మేడే స్వరూపం మారుతూ వచ్చింది.అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు,నిరసన ప్రదర్శనలు చేపట్టడం మొదలైంది.యూరప్‌లో 1900 నుంచి 1920 వరకూ ప్రభుత్వ,ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే1న నిరసనలు జరిగాయి.మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో మేడే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు.తర్వాతి దశకాల్లో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు.హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవంగానూ జరుపుకునేవారు.ఇటలీలో ముస్సోలిని,స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకో మే డే పైన అనేక ఆంక్షలను విధించారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరోపియన్ దేశాల్లో మే1ని సెలవు దినంగా పాటించడం మొదలైంది.ఆ తర్వాత అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. కార్మికులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాలను చాలా దేశాలు ఆ రోజునే అమల్లోకి తీసుకొచ్చాయి.ఆ విధంగా అటు సంక్షేమ పథకాల అమలుతో పాటు నిరసన ప్రదర్శనలకు,కార్మిక పోరాటాలకు మే1 వేదికగా మారింది.వేర్వేరు దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరసన ప్రదర్శనలు కూడా ఆ రోజునే మొదలై పలు ఇతర కార్మిక ఉద్యమాలు కూడా మేడే నాడే ప్రాణం పోసుకున్నాయి.

మన దేశంలో చికాగో సంఘటన కంటే ముందే కల కత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో అధికారులు ఎన్ని గంటలు పని చేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామనే డిమాం డ్‌తో 1862లోనే సమ్మె చేశారు. అయితే ఆ సమ్మె విస్తత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడిన తర్వాత కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం వల్ల మన దేశంలో 1923లో మొదటిసారి మేడేను పాటించారు.అప్పటి నుంచి దేశంలో మేడేని పాటిస్తున్నారు.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రయివేటైజేషన్,లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల కార్మిక చట్టాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు.కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగవ్వాలన్నది చాలాకాలంగా కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్‌గా మారింది. నేడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి.అమెరికా లాంటి దేశాల్లో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలు కార్మిక చట్టాలు అంతగా అమలు కానటువంటి దేశాల్లో కంపెనీలు పెడుతూ వాళ్ల చేత రోజుకు 10 నుంచి 12 గంటల పాటు పని చేయిస్తున్నారు.ఇందుకు మన దేశం మినహాయింపేమీ కాదు.పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం.కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చే బహుళజాతి కంపెనీలను మాత్రమే మన దేశంలోకి ఆహ్వానించాలి. అప్పుడేో ఆయా కంపెనీల్లో పనిచేసే కార్మికులను శ్రమదోపిడీ నుంచి రక్షించగలమని గ్రహించాలి.ప్రాణాలను పణంగా పెట్టి నాటి కార్మికవర్గ పోరాటాలు సాధించిన ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నప్పటికీ,ఇప్పుడున్న మార్కెట్ శక్తుల వ్యూహాలు పాత పరిస్థితులను పునరావతం చేస్తుండటం గమనించాలి.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, కనీస హక్కులను కాలరాస్తున్న పాలక వర్గాల దుర్నీతిని నేడు కండ్లారా చూస్తున్నాం. ప్రపంచ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్రాలు కూడా కోల్పోయే దుస్థితి దాపురించింది.

ఇప్పుడు మేడే స్ఫూర్తిని మరింత ఉత్తేజంతో కొనసాగించాలి. అందుకు మహాకవి శ్రీశ్రీని గుర్తుకు తెచ్చుకోవాలి.'చిరకాలం జరిగిన మోసం,బలవంతుల దౌర్జన్యాలు,ధనవంతుల పన్నాగాలు ఇంకానా? ఇకపై చెల్లవు.ఒక వ్యక్తిని మరో వ్యక్తి,ఒక జాతిని వేరే జాతీ,పీడించే సాంఘిక ధర్మం ఇంకానా? ఇకపై సాగదు' అంటూ ఆయన ఏనాడో చెప్పిన మాటల్లోని ఆంతర్యాన్ని అందరూ గమనించాలి.గడిచిన ఈ 138 ఏండ్లల్లో అసంఖ్యాకమైన పోరాటాల్లో పారిన కోట్లాది కార్మికుల నెత్తురు అంత సులువుగా భూమిలో ఇంకిపోదు.ఉరికొయ్య నుంచి మారుమోగిన కార్మిక నాయకుడు స్పాయిస్ గళం 'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' పెట్టుబడిదారుల గుండెల్లో భయాన్ని పుట్టిస్తూనే వుంటుంది. అసంఖ్యాక కార్మికుల నెత్తుటి కాంతితో మెరిసే ఎర్రజెండా ముందుకు నడవడానికి మనకు ప్రేరణనిస్తూనే ఉంటుంది.

kotak life

Take a step towards complete protection

Add these riders with **Kotak Assured Savings Plan** at just ₹12,168/ year

- 10 Lakhs Accidental Death Benefit Rider
- 10 Lakhs Term Rider
- 10 Lakhs Permanent Disability Benefit Rider
- 4 Lakhs Critical Illness Rider

Contact us to know more



NO MEDICALS#

Age	PPT / PT	Assured Savings Plan		Accidental Death Benefit (ADB) Rider		Term Rider		Permanent Disability Benefit (PDB) Rider		Critical Illness (CI) Rider	
		Basic Death SA (₹)	Premium (₹)	SA (₹)	Premium (₹)	SA (₹)	Premium (₹)	SA (₹)	Premium (₹)	SA (₹)	Premium (₹)
35	10 / 20	15,48,729	1 Lakh	10,00,000	1,040	10,00,000	6,240	10,00,000	640	4,00,000	4,248

Illustration for a 35-yr-old, male for an Accidental Death Benefit Rider, Term Rider and Permanent Disability Benefit Rider of ₹ 10 Lakhs and Critical Illness of ₹ 4 Lakhs | PPT: 10 Years | PT: 20 Years. Premium is exclusive of Goods & Services Tax & Cess.

Hum hain... hamesha

BEWARE OF SPURIOUS PHONE CALLS AND FICTITIOUS / FRAUDULENT OFFERS
IRDAI is not involved in activities like selling insurance policies, announcing bonus or investment of premiums. Public receiving such phone calls are requested to lodge a police complaint.

Kotak Assured Savings Plan, UIN: 107N081V05, Form No: N081. Kotak Term Benefit Rider - 107B003V03, Form No. B003, Kotak Accidental Death Benefit Rider UIN:107B001V03, Form No.: B001, Kotak Permanent Disability Benefit Rider UIN: 107B002V03, Form No.: B002, Kotak Critical Illness Plus Benefit Rider UIN No.: 107B020V01, Form No.: B020, This is a savings-cum-protection oriented non-participating endowment assurance plan. For more details on risk factors, terms and conditions, please read sales brochure carefully before concluding a sale. For more details on riders, please read the Rider Brochure. *Subject to existing personal medical history & product terms & condition.

Kotak Mahindra Life Insurance Company Ltd.; Regn. No.: 107, CIN: U66030MH2000PLC128503, Regd. Office: 8th Floor, Plot # C- 12, G- Block, BKC, Bandra (E), Mumbai - 400 051. Website: www.kotaklife.com | WhatsApp: 9321003007 | Toll-Free No: 1800 209 8800. Ref No: KLI/23-24/E-P/1256

Trade Logo displayed above belongs to Kotak Mahindra Bank Limited and is used by Kotak Mahindra Life Insurance Company Ltd under license.

SUNKOJU BALABRAHMACHARI

Prospective Life Advisor | Sbbchary13@gmail.com

M: 9121735675

వివిధ డిపోల్లో మేడే కార్యక్రమాలు





నాగర్‌కర్నూల్‌లో..



కల్వకుర్తిలో..



అచ్చంపేటలో..



వనపర్తిలో..





మహబూబ్‌నగర్‌లో..



కొల్లాపూర్‌లో..



వనపర్తిలో..

వివిధ డిపోల్లో మేడే కార్యక్రమాలు



భూపాలపల్లి డిపో లో మేడే కార్యక్రమాలు



హన్మకొండ డిపోలో..



ఇల్లందులో..



జనగాంలో..



భద్రాచలంలో..



ఖమ్మంలో..



కొత్తగూడెంలో..



కుషాయిగూడలో..

వివిధ డిపోల్లో మేడే కార్యక్రమాలు



మహబూబాబాద్ డిపోలో



నర్సంపేటలో..



పరకాల డిపోలో



మణుగూర్‌లో..



మధిర డిపోలో



వరంగల్ 1 లో..

సిఐటియు పిలుపు మేరకు వివిధ డిపోల్లో డిమాండ్స్ డే



కొల్లాపూర్‌లో..



నాగర్‌కర్నూల్‌లో..



వనపర్తిలో..



మహబూబ్‌నగర్‌లో..



కల్వకుర్తిలో..

సిఐటియు పిలుపు మేరకు వివిధ డిపోల్లో డిమాండ్స్ డే





అదిలాబాద్‌లో..



మధిర డిపోలో..



వరంగల్ వన్ డిపోలో



రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి డిపో కమిటీ
కార్మికుల నుండి ఫండ్స్ కార్యక్రమం



SWF నాయకుడు G·కృష్ణ 10వ వర్ధంతి సందర్భంగా
అచ్చంపేట డిపోలో నివాళులు అర్పిస్తున్న కార్మికులు



వనపర్తి డిపోలో

సిఐటియు పిలుపు మేరకు వివిధ డిపోల్లో డిమాండ్స్ డే



ఉప్పల్ లో కోర్కెల దినము



సూర్యాపేట డిపోలో..



యాదగిరిగుట్ట డిపోలో..



ఖమ్మం డిపోలో



కొత్తగూడెం డిపోలో

కారల్ మార్క్స్



1818వ సంవత్సరం మే 5వ తేదీన ప్రష్యాలో జన్మించారు. మార్క్స్ తండ్రి హెన్రిచ్ ఒక న్యాయవాది. హెన్రిచ్ కటిక దారిద్ర్యాన్ని భరించి స్వయంకృషితో చదువుకున్నాడు. ఆ రోజుల్లో క్రైస్తవ మతాన్ని స్వీకరించడం స్వేచ్ఛా ప్రవృత్తికి చిహ్నంగా భావించేవారు. యూధుడైన హెన్రిచ్ కూడా ఆ ప్రకారమే ప్రొటెస్టెంట్ క్రైస్తవ మతం స్వీకరించాడు. హెన్రిచ్ ప్రాచీన సాహిత్యాన్ని, తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. మార్క్స్ కుటుంబానికి ఆర్థిక సమస్యలు అంటూ ఉండేవి కావు. కారల్ మార్క్స్ ను12 వ ఏటనే ఫ్రెడ్రిక్ విల్ హెల్మ్ జిమ్నాజియం (హై స్కూల్) కి పంపారు. ఆ స్కూలు జంకర్లను బలపరిచేదిగా, కొందరు ప్రముఖ శాత్రవేత్తలు అక్కడ టీచర్లుగా ఉండేవారు. స్కూలులో చేరిన మార్క్స్ చదువే ప్రధాన వ్యాపకంగా గడిపేవాడు. మార్క్స్ 17 ఏళ్ల వయసులో స్కూలు చదువు ముగించాడు. 1835 అక్టోబర్ మధ్యలో ట్రయర్ పట్టణానికి వీడుకోలు పలికి తండ్రి కోరిక మేరకు బాన్ పట్టణం వెళ్లి, అక్కడి యూనివర్సిటీలో లా చదవడం మొదలుపెట్టాడు. స్వేచ్ఛాయుత జర్మనీ కోసం బాన్ నగరంలో సాయిధ తిరుగుబాట్లు, యూనివర్సిటీలో అల్లర్లు మార్క్స్ తండ్రిని ఆందోళనకు గురిచేశాయి. ఈ పరిణామాలకు కలత చెందిన అతనుమార్క్స్ ను 1836 లో బెర్లిన్ యూనివర్సిటీకి మార్పించాడు. మార్క్స్ అక్కడ క్రిమినల్ చట్టం, రోమన్ న్యాయ శాస్త్రం, మానవ సమాజ శాస్త్రం అనే మూడు లెక్చరర్లతో బెర్లిన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశాడు. "రాజకీయ సమస్యలను అర్థం చేసుకోవాలి – ప్రపంచం పట్ల ఓ దృక్పథం ఏర్పరచుకోవాలి" అనుకున్న మార్క్స్ హెగెల్ రాసిన తత్వశాస్త్రాన్ని అధ్యయనానికి ఎంచుకున్నాడు. 1839లో ఆయన "డెమొక్రటిక్ – ఎపిక్యురస్ ప్రకృతి తత్వాల మధ్య వ్యత్యాసం" అన్న అంశంపై తన డాక్టరేట్ థీసిస్ ను ప్రారంభించాడు. 1841 సంవత్సరానికి మార్క్స్ పరిశోధన ముగిసింది. తన థీసిస్ ను జెనా యూనివర్సిటీ కి సమర్పించాడు. ఆ పరిశోధన థీసిస్ ను పరిశీలించిన ప్రొఫెసర్ దాన్ని ఎంతగానో మెచ్చుకున్నాడు. ఎంత అధ్యయనం ఉందో, అంత మేధాశక్తి, నిషిత దృష్టి గలవాడు అంటూ మార్క్స్ ను అభినందించాడు. ఆ విధంగా మార్క్స్ డాక్టరేట్ పట్టా పుచ్చుకొని ట్రయర్ కు తిరిగి వచ్చాడు.

ప్రష్యాలో నానాటికి పెరిగిపోతున్న లిబరల్, ప్రజాతంత్ర పక్షాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. ఈ పరిస్థితుల్లో మార్క్స్ తాను బాన్ యూనివర్సిటీలో లెక్చరర్ గా చేరడానికి బదులు, రాజకీయ ప్రచారకుడిగా మారాడు. రైన్ రాష్ట్ర రాజకీయ వ్యాపార వాణిజ్య పత్రిక రైనిష్ జేటుంగ్ ను 1842లో ప్రారంభించాడు. ప్రజా సమస్యలను ఎత్తిచూపటంలో ప్రముఖ పాత్ర వహించాడు. ఫలితంగా 1843 మార్చి 31న రైనిష్ జేటుంగ్ పత్రికను ప్రష్యా ప్రభుత్వం నిషేధించింది.

తన రాజకీయ తాత్విక భావాలను బహిరంగంగా చాటేందుకు మార్క్స్ పారిస్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఈ లోగా ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నా తన చిన్ననాటి స్నేహితురాలు జెన్నీ వన్ వెస్ట్ ఫాలెన్, ఆమె తల్లి నివాసముంటున్న క్రెంజెంక్ నగరానికి వెళ్ళాడు. 1843 జూన్ 18 న కారల్ మార్క్స్, జెన్నీ ఫాలెన్ లు పెళ్లి చేసుకున్నారు. 1843 అక్టోబర్ లో పారిస్ చేరుకున్నారు.



రాపెల్లి రాజయ్య
SWF నాయకులు

ఈ కాలంలో మార్క్స్ సిద్ధాంతరంగంలో అనేక విజయాలు సాధించాడు. 1844 జనవరిలో మార్క్స్ సంపాదకత్వాన ఫ్రెంచ్ – జర్మన్ ఇయర్ బుక్ ప్రారంభమైంది. ఈ పత్రిక నడుపుతుండగానే మార్క్స్ కు ఇంగ్లాండ్లో పనిచేస్తున్న ఫ్రెడ్రిక్ ఎంగెల్స్ తో పరిచయం ఏర్పడింది. ప్రష్యా ప్రభుత్వం కుటిల నీతి ఫలితంగా ఫ్రాన్స్ ప్రభుత్వం పారిస్ నుంచి మార్క్స్ వెళ్ళిపోవాలని 1845 లో దేశ బహిష్కరణ విధించింది. చేసేదేమీ లేక మార్క్స్ పారిస్ నుంచి బెల్జియం వెళ్ళిపోయాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు జెన్నీ కూడా బిడ్డతో కలిసి బెల్జియం చేరుకుంది. వలస వెళ్లిన విప్లవ యోధుడి పట్ల బెల్జియం ప్రభుత్వం నిర్దయగా వ్యవహరించింది. సమకాలిన దేశ రాజకీయ సంబంధమైన రచనలు చేయరాదని నిషేధం విధించింది. అనతి కాలంలోనే మార్క్స్ కుటుంబం ఆకలి మంటలతో అల్లాడవలసి వచ్చింది. ఈ కాలంలో ఎంగెల్స్ ఎంతో కష్టపడి అందించిన తోడ్పాటు వల్లనే మార్క్స్ తన పనిని కొనసాగించగలిగాడు.

బెల్జియం లోని బ్రసెల్లో ఉండగానే తన మిత్రుడు ఎంగేల్స్ తో కలిసి నూతన తత్వశాస్త్ర గ్రంథం జర్మన్ ఐడియాలజీ ని రాశారు. కార్మిక వర్గపు తొలి విప్లవ పార్టీ అయినా కమ్యూనిస్టు లీగ్ స్థాపన మార్క్స్ – ఎంగెల్స్ ల దృష్టిలో సైద్ధాంతిక నిర్మాణ కృషికొక విజయం. కార్మిక వర్గం తమకొక స్వతంత్ర రాజకీయ పార్టీ కలిగి ఉండాలి, నిర్మించుకోవాలి అనే సూత్రాలకొక విజయం. 1848 ఫిబ్రవరిలో 23 పేజీల ఒక చిన్న పుస్తకాన్ని కమ్యూనిస్టు ప్రణాళిక అన్న పేరుతో విడుదల చేశారు. ఈ చిన్న పుస్తకమే మార్క్స్ – ఎంగెల్స్ ల చారిత్రాత్మక గ్రంథం. అక్షరాల చరిత్రను మార్చిన పుస్తకం ఇది.

ఆ తర్వాత 1845లో దేశంలోకి అనుమతించాలని ఫ్రాన్స్ ప్రభుత్వానికి మార్క్స్ లేఖ రాశాడు. దానికి సమాధానంగా – "నిరంకుశ ప్రభుత్వం మిమ్మల్ని ఫ్రాన్స్ నుంచి బహిష్కరించింది, స్వేచ్ఛాయుతమైన ఫ్రాన్స్ మరోసారి ద్వారాలు తెరిచి మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. పవిత్రాశయ సాధన కోసం, ప్రజలందరి సౌహార్ద ప్రయోజనాల కోసం పోరాడే వారందరినీ ఆహ్వానిస్తుంది, శల్యూట్." అని ఫ్రాన్స్ ప్రభుత్వం మార్క్స్ కు లేఖ పంపింది. ఈ విషయం తెలిసిన వెంటనే బెల్జియం ప్రభుత్వం దేశ బహిష్కరణ విధించింది. 1848 మార్చి 5 న మార్క్స్ పారిస్ వచ్చాడు. ఫ్రెంచ్ రాజధానిని విప్లవం ఎలా మార్చి వేసిందో చూసి ఆనందపడ్డాడు. అక్కడి నుండి 1848 ఏప్రిల్ 11న రైన్ రాష్ట్ర రాజధాని కోలోన్

చేరుకున్నాడు. శాస్త్రీయ కమ్యూనిజం ప్రాతిపదికగా విప్లవ కార్మికోద్యమం కోసం పనిచేయడానికి 1948 మే 31వ తేదీన నియో రైనిస్ జేటుంగ్ పత్రిక మొదటి సంచిక ప్రారంభమైంది. ఈ పత్రికలో ప్రచురితమైన మార్క్స్ రాసిన వ్యాసం "వేతనాలు – శ్రమ – పెట్టుబడి" రచన అత్యంత ముఖ్యమైనది. ఈ వ్యాసంలో మార్క్స్ పెట్టుబడిదారీ దోపిడీ ఎలా ఉంటుందో అందరికీ అర్థమయ్యేలాగా వివరించాడు. ప్రష్యాలో ప్రారంభమైన పోరాటాలకు నియో రైనిష్ జేటుంగ్ పత్రిక కారణమని భావించిన ప్రష్యా ప్రభుత్వం 1949 మే 11న 24 గంటల్లోగా దేశం వదిలి వెళ్లాలని మార్క్స్ కు దేశ బహిష్కరణ విధించింది. ఆ తర్వాత పత్రిక మూత పడింది. మార్క్స్ కు మిగిలిన మార్గమల్లా ఇంగ్లాండ్కు వెళ్లడమే.

1849 ఆగస్టు 26వ తేదీన మార్క్స్ ఇంగ్లాండ్ గడ్డపై కాలు మోపాడు. తగినంత డబ్బు లేకపోవడం వల్ల మార్క్స్ ఒంటరిగా వెళ్ళాడు. జబ్బుతో చిక్కి శల్యమైన జెన్నీ పిల్లలను తీసుకొని 1849 అక్టోబర్లో ఎలాగోలా లండన్ చేరుకోగలిగింది. అతి కష్టం మీద లండన్ లోని ఆండర్సన్ స్ట్రీట్లో మార్క్స్ నాలుగవ నెంబర్ ఇళ్ళు సంపాదించగలిగాడు. ఆ ఇంట్లో వాళ్లకు నాలుగో బిడ్డ పుట్టాడు. ఆనాటి పరిస్థితులను తెలియజేస్తూ జోసెఫ్ మేయర్ కు జెన్నీ మార్క్స్ – నా వీపులో, స్థనాల్లో విపరీతమైన నొప్పి, పాపం నా పాలు తాగి, ఆ పసి వెధవ నా జబ్బును, నా బాధలను వంట పట్టించుకున్నట్లున్నాడు, ఏనాడు రాత్రిపూట రెండు మూడు గంటలకన్నా ఎక్కువ నిద్రపోలేదు, అని లేఖ రాసింది. ఏడాది మాత్రమే బతికి చిన్న హెన్రీ చనిపోయాడు. నిజంగానే నమ్మశక్యంగాని దుర్భరస్థితి. నా భార్య జబ్బు పడింది, చిన్న జెన్నీకి కూడా జబ్బు వచ్చింది. ఇప్పుడు డాక్టర్ను పిలిపించి వారికి వైద్యం చేయించే స్థోమత నాకు లేదు. గత ఎనిమిది రోజులుగా రొట్టె, బంగాళదుంపలతోనే ఇంటిల్లిపాది బతుకుతున్నాం, అని తన మిత్రుడు ఎంగెల్స్ కు రాసిన లేఖలో మార్క్స్ పేర్కొన్నాడు. "కష్టనష్టాలను అధిగమించి లక్ష సాధనకై నేను కృషిచేసి తీరుతాను, అంతే తప్ప నన్ను డబ్బు గడించే యంత్రంగా మార్చే అవకాశం ఈ బూర్జువా సమాజానికి ఇవ్వను" అని ఒక మిత్రునికి రాసిన లేఖలో మార్క్స్ పేర్కొన్నారు .

కటిక దరిద్రంలో, అభద్రతతో సతమతమవుతున్న మార్క్స్ కుటుంబాన్ని పోషించడానికి ఎంగెల్స్ కంకణబద్ధుడయ్యాడు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి మాంచెస్టర్ లోని ఎర్మన్ అండ్ ఎంగెల్స్ కంపెనీలో చేరి వ్యాపారం ప్రారంభించి, అందులో ఎక్కువ భాగం మార్క్స్ కుటుంబానికి పంపేవాడు. తను వ్యాపారం చేసి సంపాదించకపోతే మార్క్స్ శ్రామిక వర్గ ప్రయోజనాల కోసం కృషి చేయడం సాధ్యం కాదు. రాజకీయ, శాస్త్రీయ గ్రంథాల అధ్యయనానికి, రచనలకు మార్క్స్ కాలం వెచ్చించలేడు, అని ఎంగెల్స్ పేర్కొన్నాడు.

రాజకీయార్థశాస్త్రం అన్న గ్రంథంలో మార్క్స్ పెట్టుబడిదారీ దోపిడీ నిజస్వరూపాన్ని ఈ విధంగా రాశాడు. సరుకు, విలువ ఎల్లప్పుడు ఒకే విలువలతో ఉండిపోవని మార్క్స్ బ్రహ్మాండమైన తర్కంతో తిరుగులేని వాదనతో నిరూపించాడు. కొనటానికి, అమ్మటానికి ఉపయోగపడే విలువైన సరుకును వినియోగ విలువ, మారక విలువ అనే విరుద్ధ ఐక్యత కలిగినదిగా మార్క్స్ నిరూపించాడు. బూర్జువా దృష్టిలో పని హక్కు అనేది అసంబద్ధమైనది, ఆచరణ సాధ్యం కానీ పవిత్రాకాంక్ష మాత్రమే. సంఘటిత కార్మిక వర్గాధిపత్యం గల సమాజంలో మాత్రమే పని హక్కు గ్యారెంటీ చేయబడుతుంది, అదే సోషలిస్టు సమాజం అని మార్క్స్ – ఎంగిల్స్ ల భావన. కార్మిక వర్గం ఆర్థికరాజకీయ వ్యవస్థను చేజిక్కించుకొని అధికారంలోకి వచ్చి, మనిషిని మరో మనిషి దోపిడీ చేయని సమాజాన్ని నిర్మించటం ద్వారానే పని హక్కు సాధించగలరు. ఆ రాజకీయ రూపంలో మాత్రమే నియంతృత్వం పెట్టుబడి తాలూకు రాజకీయ అణిచివేత నుండి కార్మిక వర్గ విముక్తి సాధ్యం అని చెప్పారు. మనిషి మనిషి కావడంలో అడుగడుగునా శ్రమ పాత్ర ఉందన్నాడు. శ్రమ ఫలితంగానే మానవుడు బహుముఖమైన సృజనాత్మక కార్యకలాపాలు సాగించడంతోపాటు, అమితమైన అభివృద్ధిని సాధించాడు. అయితే పెట్టుబడిదారీ సమాజంలో శ్రమ ఫలితం, పని చేసిన వ్యక్తికి దక్కదు. ఉత్పత్తి సాధనాల యజమానిగా ఉన్న ప్రైవేటు వ్యక్తికి లభిస్తుంది. మార్క్స్ భాషలో యజమాని పని చేయని వ్యక్తి. శ్రామికుడు చేసిన ఉత్పత్తి యజమాని చేతుల్లో చిక్కి, తిరిగి అదే శ్రామికుడిని శాసించే శక్తిగా మారుతుంది. కార్మికుడు మంచికో చెడ్డకో తన శ్రమశక్తిని అమ్ముకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

పెట్టుబడిదారీ సమాజంలో డబ్బు ఒక్కటే గీటు రాయి కావడం ఎలా జరుగుతుందో మార్క్స్ వివరించాడు. ప్రతి ఒక్కటి, శ్రమతో సృష్టించలేనిది కూడా డబ్బుతో కొనవచ్చు. ఎవరి వద్దనైతే డబ్బు ఉంటుందో వారికి ఇతర మానవ విలువల మీద కూడా అధికారం ఉంటుంది. డబ్బు విశ్వాసాన్ని – నమ్మకద్రోహంగా, ప్రేమను – ద్వషంగా, ద్వేషాన్ని – ప్రేమగా, దుర్మార్గాన్ని – సచ్ఛీలంగా, సచ్ఛీలతను – నమ్మకద్రోహంగా, రాజును – దాసునిగా, దాసుని – రాజుగా, మూర్ఖత్వాన్ని – మేధస్సుగా, మేధస్సును – మూర్ఖత్వంగా మారుస్తుంది అని మార్క్స్ చెప్పాడు. మనిషికి మనిషికి వైముఖ్యం పెరిగిపోయి అసహజమైన మానవ రహితమైన సామాజిక సంబంధాలు ఏర్పడి దాని దుష్ఫలితమే డబ్బుకు ఈ పెత్తనాన్నిస్తుంది. సోషలిస్టు, కమ్యూనిస్టు సమాజాలలో దోపిడి అదృశ్యమై, మానవ సంబంధాలలో అపశృతులు సమసిపోతాయి. ఆ నూతన సమాజంలో మనిషి కోసం మనిషి ద్వారా వికసిస్తాడు. నిర్బంధం స్థానాన్ని స్వేచ్ఛ ఆక్రమిస్తుంది. వ్యక్తి అహంకారం స్థానంలో సౌభ్రాతృత్వం చోటు చేసుకుంటుంది. అమానుషం అంతరించి మానవత్వం వెల్లివెరిస్తుంది, అని ఉద్ఘాటించాడు. రాజకీయ అర్థశాస్త్రం, తత్వశాస్త్రాలను అన్వయించి శ్రమ దోపిడిని శాస్త్రీయ పద్ధతిలో నిరూపించాడు. మార్క్స్ రాసిన పెట్టు బడి గ్రంథం కార్మిక వర్గం తప్పక అధ్యయనం చేయవలసిన గ్రంథం.

మార్క్స్ కేవలం సిద్ధాంతరచనలే కాదు, ఆయన కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించడంలో, పోరాటాలను నిర్మించడంలో, పోరాటాలకు క్షేత్రస్థాయిలో నాయకత్వం వహించడంలో మార్క్స్ కృషి అనిర్వచనీయం. అందువల్లనే అనేక దేశాలు ఆయనను శత్రువుగా భావించి, దేశ బహిష్కరణలు విధించాయి. అందుకు ఆయన ఏ రోజు చింతించలేదు. ఈ ప్రయాణంలో ఆయన భార్య జెన్నీ మార్క్స్ , పిల్లలు మరియు ప్రియ మిత్రుడు ఫ్రెడ్రిక్ ఎంగెల్స్ ల త్యాగాలు కార్మిక వర్గం మరిచిపోలేనివవి. నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనాలే పరమావధిగా, శ్రమ దోపిడిని నియంత్రించే క్రమంలో, మార్క్స్ తన జీవితాన్ని కార్మిక వర్గానికి అంకితం చేశాడు. ఆయన ఆశయ సాధన ప్రపంచ కార్మికుల ముందున్న ప్రధాన కర్తవ్యం

OPD-06/2024 OPD(T) Dt: 10.04.2024

ఆర్టీసీ సంస్థలో బస్సు సర్వీసుల క్యాన్సిలేషన్లు నివారించుటకు కండక్టర్లు మరియు డ్రైవర్లకు సంస్థ క్యాష్ అవార్డు పథకాన్ని అమలు చేస్తున్నది. ఇప్పటి వరకు ఈ అవార్డు కింద సెలవులు, సి ఆఫ్, డ్యూ ఆఫ్, నేషనల్ ఆఫ్‌లు తీసుకొనని వారికి రూ.500 నగదు ప్రోత్సాహకాన్ని అందచేసేవారు. ప్రస్తుత సంవత్సరానికి పై సర్కులర్ ద్వారా రూ.1000 లకు పెంచారు. ప్రతి నెల మస్టర్ ఆధారంగా పై నిబంధనలకు లోబడి అమలు చేస్తారు. అవుట్ ఆఫ్ డిజిగ్నేషన్‌లో పనిచేసే కార్మికులకు ఈ పథకం వర్తించదు. ఏప్రిల్, మే, జూన్, జులై నెలలకు సంవత్సరంలో అమలు చేస్తారు. క్యాజువల్ కార్మికులకు కూడా పథకము వర్తించుతుంది.

SWF రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

జూన్ 16న స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో SWF ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. హయ్యర్ పెన్షన్ స్కీముపై SWF చేస్తున్న కృషిని సమావేశానికి నివేదించారు. ఎప్పటికప్పుడు వస్తున్న సమస్యల పట్ల SWF అప్రమత్తంగా ఉండి, ఆర్టీసీ యాజమాన్యానికి తగు వినతి పత్రాలు సమర్పించుతున్నదని, వాటిలో కొన్నింటిని యాజమాన్యం పరిశీలించి పరిష్కరించిందన్నారు. డిమాండు నోటీసులు వచ్చిన కార్మికులకు, యజమాని పి.ఎఫ్. ఖాతాలో తగినంత మొత్తము లేకపోతే, కార్మికుడి వాటాలో నుండి కూడా తీసుకోవాలని SWF విజప్తి చేసిందని ఆయన వివరించారు. డిమాండ్ నోటీసులు పూర్తి చేసిన కార్మికులు, తామే స్వంతంగా సెలవులు పెట్టుకుని బస్ భవన్, హైదరాబాద్‌కు తీసుకుని వచ్చి ఇవ్వాలంటే ఇబ్బంది అవుతుందని, ఆదిలాబాద్, భద్రాచలం లాంటి డిపోల కార్మికులు మూడు రోజులు సెలవులు పెట్టుకోవాల్సి వస్తోందని, దీనికి బదులుగా కార్మికులు తమ యూనిట్లలోనే అందచేస్తే, వాటిని ఒక మెస్సెంజర్ ద్వారా హైదరాబాద్‌కి చేర్చాలని కోరామని ఆయన తెలిపారు. ఈ రెండు అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, తగు ఆదేశాలు జారీ చేసిందని, అందుకు గాను SWF తరఫున ధన్యవాదాలు తెలిపారు.

అన్ని రీజియన్లలో పి.ఎఫ్. హయ్యర్ పెన్షన్‌పై సదస్సులు నిర్వహించాలని, ఈ స్కీములో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రాంతీయ పి.ఎఫ్. కార్యాలయానికి వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర స్థాయిలో సదస్సును నిర్వహించాలని, కార్మికులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పూస చంద్రప్రకాష్ (హైదరాబాద్), ఎం.ప్రభాకర్ (మహబూబ్ నగర్), వి.శ్రీనివాస్ (కరీంనగర్), ఎల్లయ్య (వరంగల్), పి.సుధాకర్ (ఖమ్మం) మాట్లాడారు. ఇంకా రాష్ట్ర నాయకులు పి.రవిందర్ రెడ్డి, కె.భిక్షపతి గౌడ్, కె.సత్తిరెడ్డి, SWF వ్యవస్థాపక కార్యదర్శి వి.రాములు తదితరులు పాల్గొన్నారు. SWF రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షత వహించారు.

మహబూబ్‌నగర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా కె.గంగాధర్ గారికి పదోన్నతి

బస్‌భవన్‌లో అసిస్టెంట్ మేనేజర్(F)గా విధులు నిర్వహిస్తున్న SWF రాష్ట్ర కోశాధికారి కె.గంగాధర్ గారికి అకౌంట్స్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. ఆయనకు మహబూబ్‌నగర్ పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా SWF రాష్ట్ర నాయకత్వంతో పాటు వి.రాములు గారు గంగాధర్ గారిని సముచిత రీతిలో అభినందించారు.



గంగాధర్ గారు కరీంనగర్ రీజియన్‌లోని జగిత్యాల డిపోలో కండక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత క్లర్కుగా, సూపర్‌వైజర్‌గా పలు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. సుదీర్ఘకాలం టెస్ట్ ఆడిట్ టీం లీడర్‌గా విధులు నిర్వర్తించారు. అకౌంట్స్ మరియు ఆడిట్ విభాగంలో నిష్ణాతులు. ఆడిట్ విధులలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు.

ప్రశ్నలు - జవాబులు



పి.రవీందర్‌రెడ్డి
SWF రాష్ట్ర ప్రచార కార్యదర్శి

ప్రశ్న : మా స్నేహితుడు మెడికల్ గ్రౌండ్స్‌లో రిటైర్డ్ అయిన తర్వాత ఇటీవల మరణించాడు. అతని అంత్యక్రియల నిమిత్తం ఆర్టీసీ ఎంత చెల్లిస్తుంది. తెలియజేయగలరు?

- మల్లయ్య, రిటైర్డ్ టి.ఐ.2. దిల్‌సుఖ్‌నగర్.

జవాబు : మెడికల్ గ్రౌండ్స్‌లో రిటైర్డ్ అయిన లేదా 58/60 ఏళ్ళ తర్వాత రిటైర్డ్ అయిన కార్మికుడు/అధికారి మరణించిన వారికి దహన/ఖనన సంస్కారాలకు రూ.20,000లు వారి వారసులకు చెల్లించెదరు. ఈ సహాయం అందాలంటే రిటైర్డ్ కార్మికుడు మరణించిన డిపోలో వారి వారసుడు అందు నిమిత్తము దరఖాస్తు చేసుకోవలెను. సర్యులర్ నం.పిడి-11/2017, తేది.28.04.2017)

ప్రశ్న : మా డిపోలో ఒక డ్రైవర్ మెడికల్ అన్‌ఫిట్ అయి రిటైర్డ్ అయ్యాడు, అతనికి తార్నాక ఆసుపత్రి యందు వైద్య సౌకర్యము ఉంటుందా తెలియజేయగలరు.

- యం.భీంరావు, కండక్టర్, ఆదిలాబాద్ డిపో.

జవాబు : మెడికల్ గ్రౌండ్‌లో రిటైర్డ్ అయిన డ్రైవర్ / ఉద్యోగి / అధికారికి ఎవరైనా సరే వారికి తార్నాక ఆస్పత్రి యందు వైద్య సౌకర్యము లభించదు. వారి వారసులకు ఉద్యోగం ఇస్తున్నామనే పేరుతో వైద్య సౌకర్యం కల్పించరాదని నిబంధనలు ఉన్నాయి. వాస్తవంగా అట్టి ఉద్యోగులు ఎన్నో ఏళ్ల పాటు ఆర్టీసీలో సర్వీసు చేయడం మూలంగా వృత్తి రుగ్మతల కారణంగా అనారోగ్యం పాలవుచున్నారు. అందుకే వారు మెడికల్ అన్‌ఫిట్ అవుచున్నారు. అందరి కన్నా ఎక్కువగా వారికే వైద్య సౌకర్యము అవసరము ఉంటుంది. వారికి వైద్య సౌకర్యం కల్పించాలనేది ఎస్‌డబ్ల్యూఎఫ్ విధానం.

ప్రశ్న : నేను తార్నక ఆసుపత్రి యందు 'వార్‌గల్'గా పనిచేయుచున్నాను. నాకు ఎరన్డ్ లీవులు, మెడికల్ లీవ్‌లు తక్కువగా ఉన్నవి. నా స్నేహితురాలు స్టాఫ్‌నర్స్‌గా పనిచేయుచున్నది. ఆమెకు నా కంటే ఎక్కువగా ఈఎల్స్ వున్నవి. ఎందుకు?

- విశాలి, వార్డ్‌గర్ల్, తార్నాక ఆస్పత్రి.

జవాబు : 'వార్డ్‌గర్ల్స్' క్లాస్-4 ఉద్యోగుల కిందికి వస్తారు. క్లాస్-4 ఉద్యోగులకు ఎరన్డ్ లీవులు ప్రతి 23 రోజుల పని దినాలకు ఒక ఎరన్డ్ లీవు జమ అవుతుంది. స్టాఫ్ నర్సులు క్లాస్-3 ఉద్యోగులు అయినందున వారిక 12 రోజుల పని దినాలకు ఒక ఎరన్డ్ లీవు జమ అవుతుంది. ఒకవేళ మీరు 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసినట్లయితే క్లాస్-3 ఉద్యోగలు మాదిరిగా 12 రోజులకు ఒక ఈఎల్ పొందవచ్చును. అదే విధంగా మెడికల్ లీవులు వార్డ్‌గల్స్‌కు సంవత్సరానికి 6 రోజులు మెడికల్ లీవులు జమ అయితే, నర్సులకు సంవత్సరానికి 12 రోజులు ఉంటాయి అందుకే మీకంటే మీ స్నేహితురాలు నర్సుకు ఎరన్డ్ లీవులు కానీ మెడికల్ లీవులు గాని ఎక్కువగా వుంటాయి.

ప్రశ్న : ఆర్టీసి యాజమాన్యం పి.ఎఫ్, సిసిఎస్ తదితర సంస్థల నుండి ఎన్ని కోట్లు వాడుకున్నది. తెలియజేయగలరు.

- ఎల్లయ్య, కండక్టర్, హన్మకొండ.

జవాబు : ఆర్టీసీ యాజమాన్యం భవిష్యనిధి (పి.ఎఫ్) నుండి రూ.1450 కోట్లు, క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ (సిసిఎస్) నుండి రూ.1200 కోట్లు, ఎస్ఆర్‌బిఎస్ నుండి రూ.400 కోట్లు, ఎస్‌బిటి నుండి రూ.130 కోట్లు మొత్తంగా సుమారు రూ.3180 కోట్లు వాడుకొని తిరిగి చెల్లించటం లేదు. దీని మూలంగా సిసిఐ నుండి కార్మికులకు బునాలు మంజూరు చేయటం లేదు. రిటైర్డ్ అయితే వారికి సెటిల్‌మెంట్ డబ్బులు సంవత్సరాల కొద్ది చెల్లించటం లేదు. కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులపాలవుచున్నారు. బ్యాంకులు పెట్టే సవాలక్ష కండిషన్ల కన్నా సిసిఎస్ చాలా వెసులుబాటుగా వుండేది. నేడు అట్టి సౌకర్యాలను కోల్పోచున్నారు. వీటి చెల్లింపులకై కార్మికవర్గం నిరంతరం ఉద్యమిస్తూనే వుంది.

ప్రశ్న : డ్రైవర్లు డ్యూటీకి రిపోర్ట్ చేయడానికి వచ్చిన సందర్భంలో సెక్యూరిటీ గార్డ్‌లు బ్రీత్ అనలైజర్ చెక్‌చేసి 10 పాయింట్లు వచ్చినవని రిపోర్టుపై యాజమాన్యం సస్పెండ్, రిమూవల్ చేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం?

- శ్రీనివాస్, డ్రైవర్, జగిత్యాల డిపో.

జవాబు : డ్రైవర్లు డ్యూటీలో మత్తు పానియాలు సేవించరాదు. ఇది చట్టరీత్యా నేరం, వారిని శిక్షించాల్సిందే. కాని మీరు చెప్పినట్లు డ్రైవర్లు డ్యూటీకి రిపోర్టు చేసినప్పటి బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లో 10 పాయింట్లు రావటం అనేది పాన్, గుట్కా తిన్నా వస్తుంది. తాగే అలవాటు లేని డ్రైవర్లు కూడా టెస్ట్‌లో పాయింట్లు వచ్చినట్లు, మిషన్ సరిగా పనిచేయని సందర్భాలున్నాయని కొన్ని డిపోలలో జరిగిన ఉదాహరణలు వున్నవి. అట్టి సందర్భంలో వారిని డ్యూటీకి పంపించకుండా తిరిగి ఇంటి పంపించాలి తప్పా వారిని సస్పెన్షన్, రిమూవల్ చేయవద్దు. మన దేశంలో ఏ డిపార్ట్‌మెంట్ వారికైనా అమలులో వున్న ఎం.వి. యాక్టు సెక్షన్ 185 ప్రకారం డ్రంకెన్ డ్రైవ్‌లో బ్రీత్ అనలైజర్స్‌తో పోలీసులు చెక్ చేసినప్పుడు 30 మి.గ్రాములు/100 ఎం.ఎల్ గానీ, అంతకంటే ఎక్కువ చూపించినప్పుడు మాత్రమే అతను శిక్షార్హుడు. కానీ సర్యులర్ నంబర్ 01/2015-ఎల్.డి. తేది.6-4-2015 ప్రకారం ఆర్టీసీ యాజమాన్యం 01 మి.గ్రాము/100ఎం.ఎల్ వున్నా డ్రైవర్‌ను ఉద్యోగం నుండి తొలగించమని సూచనలు ఇచ్చారు. అందుకే ఇట్టి కేసులల్లో కూడా డ్రైవర్లు సస్పెండ్, రిమూవల్ అవుచున్నారు. బ్రీత్ అనలైజర్స్ కేసులో ఎం.వి.యార్డు 185ను అమలుచేయాలి. చెక్ చేసిన సందర్భంలో 30 ఎం.జి/100 ఎం.ఎల్ కంటే ఎక్కువ వున్నా డ్యూటీకి పంపరాదు. సస్పెన్షన్ రిమూవల్ వంటి శిక్షలు అమలుచేయరాదు. ఆర్టీసీ సర్యులర్ నంబర్ 01/2015-ఎల్.డి.ని రద్దు చేయాలి.

అపరిచితుడు



వీరాంజనేయులు
SWF రాష్ట్ర అధ్యక్షులు

రాజు డ్యూటీ ముగిసి ఇంటికి వచ్చాడు. అప్పటికి దాదాపు రాత్రి 11.00 గంటలు అవుతున్నది. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత రోజూ ఆలస్యమే! రాజు గత 20 ఏళ్ళుగా కండక్టర్‌గా పని చేస్తున్నాడు. రాజు మౌనంగా కాళ్లు చేతులు కడుక్కుని భోజనానికి కూర్చున్నాడు. వాణి భోజనం వడ్డించింది! "నీవు తిన్నావా!" అన్నట్లు సైగ చేశాడు రాజు.

వాణికి కళ్ళలో నీళ్లు తిరిగాయి! రాజు మాట్లాడుతుంటే సెలయేరు పరవళ్ళు తొక్కినట్లుండేది! ఇంట్లోకి రాగానే జోకులు వేస్తూ, పిల్లలను, తనను నవ్వించేవాడు! రాజు వస్తే ఉత్సాహం, ఉరకలు వేసేది! అలాంటిది రాజు పలుకు బంగారమయ్యింది! మాటలు లేవు! మాట్లాడుకోనటాలు లేవు! ఎందుకు ఇలా అయ్యాడో వాణికి అర్థం కావటం లేదు! రోజూ ఆలస్యంగా ఇంటికి రావటమే కాదు! మాటలూ తగ్గి పోయాయి! రాజు మాత్రం మౌనంగా భోజనం చేసి పడుకున్నాడు!

గత కొన్ని రోజులుగా రాజు నిద్ర పోయాక ఏదో కలవరిస్తున్నాడు! కాని ఏమిటో వాణికి అర్థం కావటం లేదు! తనికి మగత నిద్రలో ఉండటం వల్ల రాజు మాట్లాడేదేమిటో అర్థం కావటం లేదు! అందుకే ఈ రోజు మెలుకువగా ఉండాలని గట్టిగా నిర్ణయించుకున్నది. కాసేపటికే రాజు కలవరించటం మొదలు పెట్టాడు.

ఆ.. సరే! అలాగే! అంటున్నాడు రాజు.. వాణి జాగ్రత్తగా వింటున్నది. "తెస్తాను! తప్పకుండా తెస్తాను! ఎంత?" అంటున్నాడు రాజు. వాణి అప్రమత్తమయ్యింది! మరింత జాగ్రత్తగా వింటున్నది!

"యాభై వేలా! అబ్బో అన్ని తీసుకురాలేను! వీలుకాదు!" అంటున్నారు రాజు. వాణి వింటూనే ఉన్నది.

"ముప్పైవేలు తీసుకురాగలను! అంతే!" అంటున్నాడు రాజు. వాణి మరింత జాగ్రత్తగా విన్నది.

"సర్లే ముప్పైఐదు వేలు తెస్తాను!" అంతకంటే ఎక్కువ తీసుకుని రాలేను! ఇదంతా ఇంట్లో మా ఆవిడకు తెలిస్తే చాలా బాధపడుతుంది!" అంటున్నాడు.

"వాణికి మళ్ళీ దు:ఖం వచ్చింది!

"సర్లే! ముప్పై ఐదువేలు తెస్తాను! ఇది ఫిక్స్!" అని నిద్దురబోయాడు రాజు. వాణి దుప్పటి కప్పుకుని కళ్ళు తుడుచుకుని ఎప్పుడో నిద్దురపోయింది! తెల్లవారి ఆఫ్ కావటంతో ఆలస్యంగా నిద్దుర లేచాడు రాజు. ఫ్రెష్ అయ్యి హాల్లోకి వచ్చి చూడగా ఇద్దరు బామ్మర్దులు ఛాయి తాగుతూ కనిపించాడు! రాజుకి ఆశ్చర్యమేసింది!

"ఏంటోయి! ఇంత పొద్దున్నే దిగిపోయారా! అత్త, మామ అంతా బాగున్నారా?" అని ఆందోళనగా పరామర్శించాడు రాజు.

"కంగారు పడకు బావా అంతే బాగానే ఉన్నారు! ముందు టిఫిన్ చెయి! అట్లా బయటికి వెళదాము!" అన్నాడు బామ్మర్దులు.

ఒడి బియ్యం పోసి, బట్టలు పెట్టే సమయంలో ఇలా ఇద్దరు బామ్మర్దులు కలిసి రావటం, బట్టల షాపుకి తీసుకుని పోయి మంచి బట్టలు తీయటం గుర్తుకు వచ్చింది.

"ఇప్పుడెందుకోయ్ అవన్నీ! వద్దులే!" అన్నాడు రాజు సున్నితంగా.

"తప్పదు! బావా! లే! అక్కా పద!" అంటూనే రాజును బలవంతంగా లేపి బయటికి తీసుకుని వెళ్ళారు! వాణి కూడా అనుసరించింది! తాము రెగ్యులర్‌గా బట్టలు కొనే షోరూమ్ దాటేసి వెళుతున్నారు! బామ్మర్దుల మొహాల్లోకి చూశాడు! చాలా గంభీరంగా ఉన్నారు! బట్టల షాపులు ఉన్న బజారు కూడా దాటేశారు! బంగారు షాపులున్న బజారులోకి వచ్చారు. రాజు ఆశ్చర్యపోయాడు! బామ్మర్దులు తనకి బంగారు బ్రాస్‌లెట్ చేయించాలని ఖచ్చితంగా నిర్ణయించుకున్నట్లున్నారు! తనకు బట్టలే ఇష్టం లేదు! ఇక బంగారు బ్రాస్‌లెస్ మాత్రం ఎందుకు? అనుకున్నాడు. అదే చెప్పాలని నోరు తెరిచాడు!

ఈ లోగా బంగారు షాపుల బజారు దాటిపోయింది! రాజు ఆశ్చర్యపోతుండగానే ఆటో ఆగింది! అది ఒక హాస్పిటల్.

అంతా లోపలికి వెళ్ళారు! వారి కోసమే ఎదురుచూస్తున్నట్లున్న ఒక డాక్టర్ ఎదురొచ్చాడు! "రండి!" అంటూ తన ఛాంబర్‌లోకి తీసుకెళ్ళాడు. "నేను డాక్టర్ నాజర్! సైకాలజిస్టును!" అని పరిచయం చేసుకున్నాడు! రాజుకు ఏమీ అర్థం కావటం లేదు! రాజును మాత్రం మరో గదిలోకి తీసుకెళ్ళాడు! ఆ గది అద్దాలలో నుండి బామ్మర్దులు, వాణి, రాజును చూస్తున్నారు.

"ఎన్నాళ్ళ నుండి మీకు ఇలా అవుతుంది?" ప్రశ్నించాడు

డాక్టర్ రాజును పడక కుర్చీలో పడుకోబెట్టి!

"నాకేమైంది? నేను బాగానే ఉన్నాను!" అన్నాడు రాజు కోపంగా.

"ఓకే! ఆ గోడవైపు చూడండి!" అంటూ గోడవైపు చూపాడు డాక్టర్.

రాజు గోడ వైపు చూస్తుండగానే లైట్లు ఆరిపోయాయి! గోడపై నల్లటి రింగులు తిరగటం ప్రారంభించాయి! అవి చూస్తూ రాజు నిద్రలోకి జారిపోయాడు! డాక్టర్ అందర్నీ లోపలికి రమ్మని సైగ చేశాడు!

"రాజు! ఇది మే నెల! మీరు మే నెలలో ఉన్నారు!" అన్నాడు డాక్టర్.

"అవును! మేడేలో కూడా డ్యూటీ చేశాను! కానీ మేడే ఆఫ్ ఇవ్వమన్నారు!" అన్నాడు! రాజు

"ఇంకొంచెం వెనక్కి వెళదాం! ఏప్రిల్ నెల! ఇప్పుడేం జరిగింది!" అడిగాడు డాక్టర్.

"ఊ.. డిపో ముందు డి.ఎం. గారు తెల్లజెండా ఎగురవేశారు!" అన్నాడు రాజు.

"ఏప్రిల్ నెలలో జెండా ఎందుకు ఎగురవేశారు!" మళ్ళీ అడిగాడు డాక్టర్.

"అది! లక్షే లక్ష్యం! జెండా! జూన్ ఒకటి నుండి జీతాలు పెరుగుతున్నాయని, పెరిగిన జీతాలకు సంబంధించి 30 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని డి.ఎం. గారు చెప్పారు!" అన్నాడు రాజు.

బామ్మర్దులు, వాణీ ఊపిరి బిగపట్టుకుని వింటున్నారు!

"డి.ఎం. గారు ఇంకేం చెప్పారు?" మళ్ళీ ప్రశ్నించాడు డాక్టర్.

"అదనంగా ఖర్చు అవుతున్న 30 కోట్ల రూపాయలను అన్ని డిపోలకు భాగం పంచితే ఒక్కో డిపోకు లక్ష వస్తుందని, ఆ లక్ష మేమంతా సంపాదించాలని చెప్పారు!" అన్నాడు రాజు.

"ఇంకేం! చెప్పారు! అడిగాడు డాక్టర్.

"నా డ్యూటీకి వచ్చే ఆదాయంలో మరో పదివేలు పెంచి తీసుకుని రావాలని చెప్పారు!" అన్నాడు రాజు.

"ఓకే! ఇప్పుడు జులై నెలలోకి వద్దాం! గత కొన్ని రోజులుగా మీరు నిద్దర్లో ఏదో కలవరిస్తున్నారు! ఏమిటో చెప్పండి!" అన్నాడు డాక్టర్.

"బామ్మర్దులు, వాణి మరింత శ్రద్ధగా వింటున్నారు!

"గత మూడు నెలల నుండి బస్సులో 80% మంది మహాలక్ష్మిలే ప్రయాణిస్తున్నారు! దాంతో ఆదాయం పడిపోయింది! ప్రతి రోజు నా డ్యూటికి యాభైవేలు రూపాయలు ఆదాయం తీసుకురావాలని కౌన్సిలింగ్ చేస్తున్నారు! ఒకరోజు, టిఐ-2, మరో రోజు సిఐ, ఇంకోరోజు డి.ఎం. ఇలా ప్రతిరోజు లక్షే లక్ష్యం అంటూ విపరీతంగా కౌన్సిలింగ్ చేస్తున్నారు! నేను అన్ని తేలేనని ముప్పై అయిదు వేలు తెస్తానని చెబుతున్నాను! అందుకే నిద్దట్లో కూడా కలవరిస్తున్నాను!" అన్నాడు రాజు.

"వెరీ గుడ్! రిలాక్స్!" అంటూ డాక్టర్ బయటకు వచ్చాడు! ఆయనతో పాటే అందరూ బయటకు వచ్చారు!

"మీరు భయపడ్డట్టు రాజుకి ఎలాంటి అక్రమ సంబంధాలు లేవు! డబ్బులు తీసుకుని పోయి ఎవరికీ ఇవ్వబోవటం లేదు! లక్షే లక్ష్యం అనే దాని వల్ల వచ్చిన సమస్య ఇది! ఇంట్లో మాట్లాడకపోవటం, అదీ అలసట వల్ల వచ్చింది! అది వ్యక్తిగతం! విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది! కానీ లక్ష రూపాయలు అధనంగా తీసుకుని రావటం అనేది సంస్థాగతం! వారి సంస్థలో లాభాలు రావటం మీద ఆధారపడి ఉంటుంది! మీ జీతాలు మీరే సంపాదించుకోవాలని, సంస్థకు అయ్యే ఖర్చులు కూడా మీరే సంపాదించుకోవాలనే విధానం ఉన్నంత కాలం రాజు కలవరిస్తూనే ఉంటాడు! ఒక నెల రోజులు సిక్ ఇస్తాను! తీర్థయాత్రలు వెళ్ళిరండి! పుణ్యమైనా దక్కుతుంది! అంటూ సిక్ ఇచ్చాడు డాక్టర్ నాజర్!

చదవండి! చదివించండి!

మన వర్కర్

ఫాసిజాన్ని ఓడించగలిగేది సోషలిజమే

నేడు ప్రపంచ వ్యాపితంగానే ఫాసిస్టు శక్తులు విజృంభిస్తున్నాయి. పచ్చిమితవాద,నయా ఫాసిస్టు శక్తులు మన దేశంలో లాగానే టర్కి,నెదర్‌ల్యాండ్స్, ఇజ్రాయిల్, అర్జెంటీనా వంటి దేశాల్లో అధికారంలోకి వచ్చాయి.

అభివృద్ధి చెందిన ఫ్రాన్స్,ఇటలీ,జర్మనీ,అమెరికా వంటి దేశాలలో సైతం మితవాదులు బలపడు తున్నారు. ఉదారవాద ప్రజాస్వామ్యం ఈ క్రమంలో బలహీనపడు తున్నది.దాని స్థానంలో మితవాద, నయాఫాసిస్టు శక్తులకు దారి కల్పించడం 21వ శతాబ్దంలో ఓ ముఖ్య పరిణామం.

ఈ నేపథ్యంలో ఫాసిజంను ఎదుర్కోవడం,తుద ముట్టించడం గురించి త్రీవమైన చర్చలు జరుగు తున్నాయి. తీవ్రమైన కృషి కూడా జరుగుతున్నది. అందు వలన ఈ సందర్భంలో 'మే 9 విక్టరీడే' గురించి ఒకసారి మననం చేసుకోవాలి.

విక్టరిడే కు - ప్రపంచ జేజేలు

ప్రతిదేశంలోనూ విక్టరీ డేలు వుంటాయి.కాని మే 9 ప్రపంచ మనవాళి యావత్తు విజయోత్సవం జరుపు కోవాల్సిన రోజు. ఆరేండ్లు సాగిన రెండో ప్రపంచ యుద్ధం 1945 మే 9న ముగిసింది.సోవియట్ ఎర్రసైన్యం నాజీ ఫాసిస్టు హిట్లర్ (జర్మనీ) సైన్యాన్ని తరిమి తరిమి కొట్టింది.ప్రంపచాన్నే గడగడలాడిస్తున్న జర్మనీ ఫాసిస్టు సైన్యం ఎర్రసైన్యం దాడికి మే 9న లొంగిపోయింది. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరించలేక తన ప్రియురాలితో కలిసి ఆత్మహత్య చేసుకుని చచ్చాడు. యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది.

ఫాసిస్టు హిట్లర్ ఆక్రమించుకున్న 10 దేశాలను, దాదాపు 12 కోట్ల మంది జనాభాని సోవియట్ యూనియన్ తొలి కార్మిక వర్గ రాజ్యం విముక్తి చేసింది. మే8 వ తేదీన బ్రిటన్ అధినేత చర్చిల్ సోషలిస్టు రష్యా ప్రజలకు పంపిన సందేశంలో "నాజీ నియంతను మీ భూ భాగం నుండి తరిమికొట్టడంలో సాధించిన విజయాలకు హృదయ పూర్వకంగా మా అభినందనలు తెలుపుకొంటున్నాను." అని పేర్కొన్నారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ "మార్షల్ స్టాలిన్, ఐరోపా ఖండంలో యుద్ధం విజయవంతంగా ముగించి నందుకు మీ దేశ ప్రజల ధైర్య, సాహసాలకు ప్రశంశలు, ప్రేమభిమనాలు పంపుతున్నాను" అన్నారు.

సామ్రాజ్యవాద దేశాల నాయకులే కాదు విముక్తి చెందిన దేశాల నాయకులు కూడా సోషలిస్టు రష్యాకి అశేషత్యాగాలు గావించిన సోవియట్ ప్రజలను లేనోళ్ల పొగడటం జరిగింది.

యూగోస్లావియా నాయకుడు జోసఫ్ టిటో " మానవ జాతిని కాపాడి,దానికి మంచి భవిష్యత్‌ను ప్రసాదించిన ఎర్రసైన్యానికి,రష్యా ప్రజలకు మా దేశ ప్రజల జేజేలు" అన్నారు. ఆస్ట్రియా దేశాధినేత " రష్యాలోని సోషలిస్టు వ్యవస్థ, ఎర్రసైన్యం మమ్మల్ని ప్రపంచాన్ని కాపాడినందుకు మేము మా భవిష్యత్ తరాలు కూడా ఎంతో రుణపడి వుంటాము." అని నాడు ప్రకటించారు.

ఇటలీ,ఈ యుద్ధంలో హిట్లర్ పక్షాన వుండింది. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా రష్యన్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నాము" అని ఆ దేశ ప్రజలు ప్రకటించారు.

ఫాసిజం - సామ్రాజ్యవాదం - సోషలిజం

ఈ మూడు విడదీయరానివి. సామ్రాజ్యవాద దశను వివరిస్తూ లెనిన్ "ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అత్యున్నత దశ, ఇది సోషలిస్టు విప్లవాల దశ" అని నిర్వచించారు. సోషలిజాన్ని,సోషలిస్టు వ్యవస్థను అంతం చేయాలన్నది ఫాసిస్టు లక్ష్యం. దాని పుట్టుక నుండి ఇది కనబడుతూనే వుంది.

1939- 45వరకు ఆరేండ్లపాటు సాగిన రెండో ప్రపంచ యుద్ధంలో నాలుగేండ్లు (22జూన్ 1941 నుండి) ఫాసిస్టు జర్మనీకి, సోషలిస్టు రష్యాకు మధ్యే యుద్ధం సాగింది. రెండు శిబిరాలుగా ఏర్పడి తమ లాభార్జనకు, భూమండలాన్ని పంచుకోవడానికి సాగిన మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) ముగిసిన 20 ఏండ్లలోనే సామ్రాజ్య వాదులు తమలో తాము తన్నుకుని మరల ప్రపంచాన్ని భయానకమైన యుద్ధంలోకి లాగారు.

అమెరికా,ఇంగ్లండ్ ఫ్రాన్స్‌లు ఒక వైపు,జర్మనీ,ఇటలీ, జపాన్‌లు మరోవైపు.ఆనాటికి జరిగిన మరో ముఖ్యమైన రెండు పరిణామాలు మన దృష్టిలో వుండాలి.

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి (1917) తొలి కార్మికరాజ్యం,సోషలిస్టు వ్యవస్థ రష్యాలో ఏర్పడి వున్నాయి. నిజానికి ఈ తొలి కార్మిక రాజ్యం అవతరించగానే తమ దేశం ప్రపంచం యుద్ధం నుండి వైదొలుగుతుందని ప్రకటించడం తోనే యుద్ధం ముగిసింది.

ఇక రెండవది ఫాసిజం పుట్టుక,రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదమై రష్యా అప్రతిహతంగా ముందుకు

సాగుతుంటే పెట్టుబడిదారి ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి దొర్లిపోయింది. ప్రపంచ మానవాళి చూపు సోషలిజం వైపు మళ్లింది. అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఆవిర్భవించాయి. మార్క్సిస్టు సిద్ధాంతం ఔన్నత్యం విస్తరించ నారంభించింది. ఈ పురోగమనాన్ని నిలువరించ డానికి సామ్రాజ్య వాదం పుట్టించిన సిద్ధాంతమే ఫాసిజం.

కమ్యూనిస్టు పార్టీలకు ప్రతిగా అనేక దేశాల్లో ఫాసిస్టు పార్టీలు పుట్టుకొచ్చాయి.ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్,జపాన్‌లో టోజో, స్పెయిన్‌లో ఫ్రాంకో,పోర్చుగల్ సల్జార్‌ల నాయకత్వాన ఫాసిజం విజృంభించింది. సరిగ్గా ఆ కాలంలోనే (1925) మనదేశంలో ఫాసిస్టు సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టింది.

ఫాసిజాన్ని,దాని ప్రమాదాన్ని నాటి ఉదారవాద ప్రజాస్వామ్య వాదులూ,సోషల్ డెమెక్రాట్లు అంటే అనేక బూర్జువా మధ్యేవాద పార్టీలు గుర్తించలేదు. కానీ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సరిగ్గా గుర్తించింది. " ఫాసిజం శ్రామిక జన బాహుళ్యంపై పెట్టుబడి చేసే అతిక్రూరమైన దాడి. ఫాసిజం అది అతినీచమైన జాతిఉన్మాదం. పచ్చి మితవా దానికి పరాకాష్ట. ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం.కార్మిక వర్గం, విప్లవోన్ము ఖమైన రైతాంగం,మేధావులపై కక్ష తీర్చుకునే ఉగ్రవాద సంస్థ. విదేశస్తులపై విద్వేషం విరజిమ్మే సంస్థ అని "కమ్యూనిస్టు ఇంటర్నే షనల్, సోవియట్ యూనియన్లు ప్రకటించాయి. ఈ పరిపక్వమైన అవగాహన వల్లనే ఫాసిజం ప్రమాదం నుండి ప్రపంచాన్ని రక్షించింది.

మరో పక్క ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నా సామ్రాజ్యావాద దేశాలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటూ కూడా ఫాసిజం, సోషలిజాన్ని నాశనం చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రకటిస్తూ వచ్చారు. ఇంగ్లండ్ ప్రధాని చర్చిల్ 1927లో ఓ సభలో మాట్లాడుతూ " నేను ఇటలీ దేశస్తుడనై వుంటే మీతోపాటు ఫాసిస్టుగా కచ్చితంగా వుండేవాడిని." లెనినిజం అనే మృగం ఆకలికి, కోరికలకి వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాటంలో చివరివరకు మీతో వుండేవాడిని" అని ఫాసిజాన్ని ప్రశంసించడం మన గమనంలో వుండాలి.

అంతేకాదు,యుద్ధం ప్రారంభమై ఫాసిస్టు హిట్లర్ దేశదేశాల్ని ఆక్రమిస్తూ ముందు కొస్తున్నాడు,కలిసి రండని రష్యన్ కమ్యూనిస్టు ప్రభుత్వం పదేపదే కోరినా అమెరికా, ఇంగ్లండ్‌లు స్పందించకుండా ఉండిపోయాయి. బీరాలు పల్కిన ఫ్రాన్స్ హిట్లర్ పాదాక్రాంతం అయిపోయింది. ఇంగ్లాండ్ ఇక తమదేశం బలికానున్నదని వణికిపోతున్న తరుణంలో హిట్లర్ ఉన్న పళంగా యుద్ధాన్ని రష్యా పైకి మళ్లించాడు.

అప్పటికీ మిత్రదేశాలు స్పందించకపోగా సోషలిస్టు రష్యా నాశనం చేయబడితే తమ వర్గ ప్రత్యర్థి అంతం అయిపోతాడని కలలుకన్నారు.అమెరికా నాటి అధినేత (తర్వాత కాలంలో ఆ దేశ అధ్యక్షుడైన) హరీట్రూమన్ " యుద్ధంలో జర్మనీ గెలిచేటట్లు వుంటే రష్యాకు, రష్యా గెలిచేటట్లుంటే జర్మనీని బలపర్చుదాం. ముందు వాళ్లలో వాళ్లని కొట్టుకుని ఎంత మందిని చంపుకుంటారో చంపుకొనీ" అనడం బట్టి వారి అసలు ఉద్దేశం అర్థమవుతుంది.

ఏమైనా రష్యానే గెలిచింది

సామ్రాజ్యవాదులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, సోషలిస్టు రష్యా ఒంటిచేతి మీద ఫాసిస్టు జర్మనీని మట్టి కరిపించింది.రెండు కోట్ల మంది రష్యన్‌లు ఈ యుద్ధంలో సోషలిస్టు వ్యవస్థను కాపాడు కోవడానికి, ఫాసిజం నుండి ప్రపంచ మానవాళిని రక్షించడానికి ప్రాణతర్పణ చేసారు.

అసమాన్యమైన యుద్ధ వ్యూహంతో,ప్రజాబలంతో, శక్తివంతమైన సోషలిస్టు సిద్ధాంత పటిమతో రష్యా, దాని అధినేత కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వాన జర్మనీ సైన్యాన్ని ఫాసిస్టు శక్తుల్ని మట్టి కరిపించగలిగారు. ఇక యుద్ధంలో రష్యా విజయం తధ్యమని తేలిపోవడంతో అమెరికా, ఇంగ్లండ్‌లు మల్లగు ల్లాలు పడ్డాయి.

1945 ఏప్రిల్ 1న చర్చిల్ " రష్యాగెలిస్తే ప్రజల మనస్సులో రష్యా స్థానం బలంగా పెరుగుతుంది. ఇది మనకు నష్టం కదా! అందువలన ఇక మనం రంగంలోకి దిగాలి. ఇక లోపాయికారిగా జర్మనీ సైన్యం రష్యాను చుట్ట ముట్టడాన్ని చూసీచూడకుండా వదిలేయ కూడదు." అని సందేశం పంపాడు.

ఈ చరిత్ర ఏం చెబుతోంది!!

ఫాసిజం ఏ రూపంలో వున్నా, ఏ దేశంలోనైనా దాన్ని అంతిమంగా ఓడించగలిగేది సోషలిస్టు శక్తులే. ఫాసిజం అనేది అనుకోని ఓ చారిత్రక ఘటన కాదు. పెట్టుబడి వ్యవస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుపోయే సందర్భంలో ఆ వర్గ పాలనే సంక్షోభంలోకి దిగిపోయే టప్పుడు వచ్చే రాజకీయ విధానం.ఈ క్రమంలో ఉదారవాద ప్రజాస్వామ్యం క్రమంగా బలహీన పడుతూ ఓగుణాత్మకమైన పరిణామంగా ఫాసిజం తెరపైకి వస్తుంది అంటారు ఫాస్టర్.

వలసకార్మికుల పైన (కాందిశీకుల పైన) మహిళలు, పర్యావరణ వాదులు, ట్రాన్స్‌జండర్‌ల పైన వారి హక్కుల పైన కార్మిక/ కర్షక ఉద్యమాల పైన విషం కక్కుతూ, భౌతిక దాడులు చేస్తూ ప్రారంభమైన ఫాసిజం జాతి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి అందలం ఎక్కుతుంది.

ప్రముఖ కమ్యూనిస్టు సిద్ధాంతకారుడు రజనీ పామీదత్ తన గ్రంథం "ఫాసిజం– సాంఘిక విప్లవం"లో "బూర్జువా ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఫాసిజాన్ని ఓడించలేము. కార్మిక వర్గం పీడిత వర్గాలను కలుపుకుని చేసే పోరాటాల ద్వారానే ఫాసిజాన్ని తుదముట్టించగలం" అన్న మాటలు గుర్తుంచుకుందాం.





జయప్రదంగా ముగిసిన జూనియర్ అసిస్టెంట్(క్లర్క్) అవగాహన సదస్సు

తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో తేది 14-07-2024 న స్థానిక మంచికంటి హాల్లో టీజీఎస్ఆర్టీసి జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఎగ్జామ్ పై అభ్యర్థులకు అవగాహన కలిగించుటకై సదస్సు నిర్వహించినారు. ఈ సదస్సులో ఎగ్జామ్ పేపర్ ఎలా ఉంటుంది, ఏ ఏ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు, ఎలా రాయాలి డ్యూటీ చేస్తూనే ఎలా సమయం కేటాయించి చదువుకోవాలి మూడు రకాల పుస్తకాలు గురించి వివరించారు అవి చదివితే సరిపోతుంది అని క్లుప్తంగా వివరించి మనోధైర్యాన్ని కల్పించిన తూములూరి వెంకటేశ్వరరావు (T.V RAO) గారికి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటి, ఉద్యోగుల తరపున ధన్యవాదాలు తెలియజేసింది ఏడు డిపోల నుంచి అధిక సంఖ్యలో జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు రాసే ఉద్యోగులు హాజరైనారు . క్లాస్ విన్న ఉద్యోగులు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ మేము ధైర్యంగా ఎగ్జామ్ రాయగలం అనే ఆత్మస్థైర్యం కల్పించిన టి వి రావు గారికి ఈ కార్యక్రమం నిర్వహించిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కి అందరూ ధన్యవాదాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పిట్టల సుధాకర్ అధ్యక్షులు బాణాల రాంబాబు జిల్లా ప్రచార కార్యదర్శి తోకల బాబు ఖమ్మం డిపో సెక్రెటరీ రోశయ్య, సహాయ కార్యదర్శి పద్మ, ఉపాధ్యక్షులు సునీత, డిపో కోశాధికారి సరిత, ఎం.డి పర్వేజ్, వి.సురేష్,సుజాత ఏ.వెంకటేశ్వర్లు, గుజ్జు కృష్ణ, దయాకర్, జి.లింగయ్య, పి.రమ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





కరీంనగర్ సదస్సు రిపోర్టు

తేదీ: 09-07-2024 మంగళ వారం రోజున అదిలాబాద్, వరంగల్, కరీంనగర్ రీజియన్ ల జూనియర్ అసిస్టెంట్ పరీక్ష అభ్యర్థుల అవగాహన సదస్సును కరీంనగర్,కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి 10 రోజులపాటు ఆన్లైన్లో మరియు ఫోన్ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కరీంనగర్ రీజియన్ కార్యదర్శి వి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు దీనికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి కామ్రేడ్ పి రవీందర్ రెడ్డి గారు (ఎస్ డబ్ల్యూ ప్రచార కార్యదర్శి మరియు ఆర్టీసీ సూపర్డెంట్) ప్రసంగించారు.

వారు మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో అడగబోయే అంశాలు, పరీక్ష విధానం, దానికి ఇచ్చే సమయం , సన్నద్ధం అవ్వాల్సిన తీరుతెన్నులను వారు ఉదాహరణలతో వివరించారు.

కార్మికులు వారి యొక్క సమస్యలను, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం మాలో భరోసానిచ్చిందని, ఇంతకుముందు జూనియర్ అసిస్టెంట్ పరీక్ష విధానం ఎలా ఉంటుందోనని, దానికి సంబంధించిన మెటీరియల్ ఎక్కడ దొరుకుతుందోనని ఆందోళనలో ఉండేవాళ్లం. కానీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఈ సమావేశం వల్ల పరీక్ష పట్ల మాకు అవగాహన మరియు విశ్వాసం పెరిగిందని, అందుకు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జోన్ల కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నుంచి 5 మంది, మంథని నుంచి 5 మంది, గోదావరి ఖని నుంచి 7 మంది, వేములవాడ నుంచి ఇద్దరు, ఆదిలాబాద్ నుంచి ఇద్దరు , జగిత్యాల నుంచి 7 మంది, హనుమకొండ నుంచి 3 మంది, నర్సంపేట నుంచి ఒకరు, మెట్పెల్లి నుంచి ఒకరు, హుస్నాబాద్ నుంచి 6 మంది, ఆసిఫాబాద్ నుంచి ఒకరు, తొర్రూర్ నుంచి ఇద్దరు మొత్తంగా 42 మంది హాజరయ్యారు. ఇందులో 16 మంది మహిళలు కాగా 26 మంది పురుషులు హాజరయ్యారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. వీరిలో కొంతమంది ఆర్థిక సహాయం చేశారు.

2013 బాండ్ డబ్బులు ఇచ్చి పిల్లల చదువులకు సహకరించాలి - TGSRTC SWF డిమాండ్

ఆర్ పి ఎస్ – 2013 అరియర్స్ బాండ్ డబ్బులు వెంటనే చెల్లించి కార్మికుల కుటుంబాలకు, పిల్లల చదువులకు సహాయ పడాలని TGSRTC యాజమాన్యం కు స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి విజ్ఞప్తి చేస్తున్నది.

RTC కార్మికులకు రావాల్సిన బాండ్ డబ్బులు తక్షణమే చెల్లిస్తామని, అందుకోసమని 281 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు 2024 ఫిబ్రవరి 10 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రకటించారు. ఇప్పటికి 4 నెలలు గడిచినప్పటికి ఇంత వరకు కార్మికులకు రావాల్సిన బాండ్ డబ్బులు చెల్లించలేదు. అనేక విజ్ఞప్తులు, ఆందోళనల అనంతరం ఏప్రిల్ ప్రారంభం లో కేవలం డ్రైవర్స్ కు మాత్రమే చెల్లించారు.

నిరంతరం సమిష్టి కృషితో RTCకి ఆదాయం తెస్తున్న కండక్టర్స్, డ్రైవర్స్ మధ్య కూడా వైషమ్యాలు పెరిగేందుకు యాజమాన్య ఈ చర్య ఉపయోగపడింది. డ్రైవర్స్ కంటే తామేమి తక్కువని, మొత్తం RTC కుటుంబం మొత్తం సమిష్టిగా చేస్తున్న కృషి తోనే RTC ప్రజలకు మరింత సేవ చేయగలుగుతుంద ని, యాజమాన్యం మాత్రం వివక్ష చూపుతుందని మిగతా కార్మికులు భావిస్తున్నారు. RTC కి 1350 కోట్లు ఇచ్చామని గౌరవ ముఖ్యమంత్రి గారు, 1150 కోట్లు ఇచ్చామని ఉప ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. నిజంగా ఆ డబ్బులు వచ్చాయా లేదా అనే విషయం యాజమాన్యం తెలపదు. ఒక వేళ వచ్చినట్లయితే బాండ్ డబ్బులు చెల్లించక పోవడానికి కారణం కార్మికుల కుటుంబాలకు తెలియక, డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియక తీవ్ర ఆందోళన లో ఉన్నారు. మరో రెండు రోజులలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. పిల్లల చదువులకు లక్షలు చెల్లించాలిసిన పరిస్థితి వచ్చింది. ఫీజు డబ్బుల కోసం ప్రైవేట్ అప్పులకు వెళ్లాల్సిన స్థితిలో కార్మిక కుటుంబాలు ఉన్నాయి.

అందుకని, తక్షణమే బాండ్ డబ్బులను చెల్లించి, కార్మికుల పిల్లలు సక్రమంగా విద్య అభ్యసించేందుకు %ఊస్త్రఐష్ట్రఱ్ష్ట్రఱ్ష్ట్రఱ్



ఈడి పురుషోత్తం నాయక్ ద్వారా సన్మానం పొందుతున్న కల్వకుర్తి డిపో కార్మికులు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్.ఎం. శ్రీమతి వి. శ్రీదేవి, డిప్యూటీ ఆర్.ఎం.(ఓ) శ్రీ లక్ష్మీధర్మ, డిప్యూటీ ఆర్.ఎం.(ఎం) శ్రీమతి శ్యామల, కల్వకుర్తి డి.ఎం. సుభాషిణి





శ్రీ శేషగిరిరావు ఉమ్మడి ఆర్టీసీ జాయింట్ జనరల్ మేనేజర్ గారు మొదటి తరం అధికారి, చాలా మంచి అధికారిగా కార్మికులు మరియు యూనియన్లతో సానుకూల దృక్పథంతో వ్యవహరించారని పేరుగడించారు. వారిని మర్యాదపూర్వకంగా కలిసిన R. లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి AIRTWF, వి. రాములు, SWF వ్యవస్థాపక కార్యదర్శి, మరియు A. V. రావు, TS-SWF రాష్ట్ర ఉపాధ్యక్షులు

కల్వకుర్తి డిపో

ప్రయాణికురాలు పోగొట్టుకున్న 6 తులాల బంగారాన్ని నిజాయితీగా తిరిగి అందిస్తున్న డిపో మేనేజర్ సుభాషిణి గారి ద్వారా అందిస్తున్న కండక్టర్ ఫర్జానా, డ్రైవర్ కృష్ణ నాయక్.



కండక్టర్ చాకచక్యం.. డ్రైవర్ అప్రమత్తం!

ప్రయాణికురాలు పోగొట్టుకున్న రూ.3 లక్షలు అప్పగింత



ఆర్టీసీ బస్సు కండక్టర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఓ మహిళ ప్రయాణికురాలు పోగొట్టుకున్న రూ.3 లక్షల డబ్బులు దొరికాయి. వివరాలు.. జీడిమెట్ల డిపో బస్సు మెహిదీపట్నం నుంచి జీడిమెట్లకు వస్తోంది. ఈ క్రమంలో మూసాపేట వద్ద కొంతమంది మహిళా ప్రయాణికులు బస్సు ఎక్కారు. బస్సు మూసాపేటకు చేరుకోగానే ఓ మహిళ తన బ్యాగులో ఉన్న డబ్బు పోయిందని కండక్టర్ చిరంజీవికి తెలిపింది. వెంటనే అతడు డ్రైవర్ మల్లికార్జున్‌ను అప్రమత్తం చేయడంతో బస్సును ఎక్కడా ఆపకుండా పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లాడు. వెంటనే పోలీసులు బస్సులో ఎక్కి ప్రయాణికులకు తనిఖీ చేశారు. బస్సులో దొరికిన బ్యాగ్‌ను ఓ ప్రయాణికుడు తన వద్దే పెట్టుకున్నారు. పోలీసులకు ఆ వ్యక్తి బ్యాగ్ ఇచ్చాడు. అందులో రూ.3లక్షలు అలాగే ఉండటంతో ఆ బ్యాగ్‌ను అప్పగించారు.

గుండెనొప్పి వచ్చినా డ్రైవింగ్ ఆపలేదు..

బస్సులోనే కుప్పకూలిన కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్ • అక్కడికక్కడే మృతి చెందిన మహాదేవ్



విధి నిర్వహణలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ ఆర్టీసీ బస్ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. బసవ కళ్యాణ్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్ సుమారు 30మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు వస్తుండగా డ్రైవర్ మహాదేన్(45) జహీరాబాద్ సమీపంలోని సత్వార్ గ్రామ శివారులో ఓ దాబా వద్ద మధ్యాహ్న భోజనం కోసం ఆపాడు. ఆ సమయంలోనే డ్రైవర్ అనారోగ్యానికి గురయ్యాడు. అయినప్పటికీ బస్సును జహీరాబాద్ వైపు తీసుకెళ్లాడు. ఈ మార్గంలో ఛాతీలో నొప్పి రావడంతో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. అలాగే 11 కిలోమీటర్లు నడిపి జహీరాబాద్ బస్ స్టేషన్ రాగానే బస్సును ఓ మూలన ఆపి నెమ్మదిగా బానెట్‌పై నుంచి పక్కనున్న లాంగ్ సీటుపై పడుకునే ప్రయత్నంలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గుండెపోటుతో తుదిశ్వాస విడిచాడు.



డ్యూటీలో దొరికిన లక్ష రూ విలువైన లాప్‌టాప్‌ను ప్రయాణికుడి అప్పగించిన శ్రీమతి పద్మ కండక్టర్ ను అభినందిస్తున్న ED పురుషోత్తం నాయక్



అచంపేట్ డిపో అవార్డ్ గ్రహీతలతో ED, RM DY RMO, DY RM M అచంపేట్ DM దుర్గా ప్రసాద్





చీరలను అడ్డుగా పెట్టి డెలివరీ చేస్తున్న ఆర్టీసీ మహిళా సిబ్బంది

మహిళకు పురుడుపోసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించిన ఎం.డి.సజ్జనార్

డా. బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ఆవరణలో ఒడిషా రాష్ట్రానికి చెందిన నిండుగర్భిణి కుమారి తన భర్త జూలతో కలిసి కుంట భద్రాచలం వెళ్ళుటకు కరీంనగర్ బస్ స్టేషన్ చేరుకున్నారు. ఆ సమయంలో కుమారికి పురిటి నొప్పులు వచ్చాయి. కాసేపటికి ఎక్కువ కావటంతో ఆమె భర్త అక్కడే వున్న ఆర్టీసీ సిబ్బంది సహాయం కోరారు. వారు వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేశారు. ఇంతలో అక్కడే వున్న ఆర్టీసీ మహిళా సిబ్బంది ప్లాట్‌ఫాం ఎదురుగా వున్న చెట్టు క్రిందకు కుమారిని తీసుకువెళ్ళి చుట్టూ చీరలు అడ్డుగా పెట్టి డెలివరీ చేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా వున్నారు. పురుడు పోసిన ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సైదమ్మ, రేణుక, భవాని, లావణ్య బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజినీ కృష్ణ స్టేషన్ మేనేజర్ నోముల అంజయ్యలను సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.సి. సజ్జనార్ అభినందించారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమములో శాలువాతో సన్మానము చేసి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బస్ స్టేషన్లో జన్మించిన చిన్నారికి జీవిత కాలపు ఉచిత బస్‌పాస్ ప్రకటించిన సంస్థ యాజమాన్యం. బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి జీవత కాలపు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది.



02.06.2024న తెలంగాణ దశాబ్ది అవతరణ దినోత్సవం సందర్భంగా అదిలాబాద్ రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకుంటున్న SWF రీజియన్ సెక్రెటరీ మిట్ట పెల్లి భీమ్ రావ్.



డ్యూటీ చేస్తుండగా ప్రమాదానికి గురై కాలును పోగొట్టుకుని ఆర్థిక ఇబ్బందులతో ఉన్న బిహెచ్ఈఎల్ డిపో డ్రైవర్ శ్రీఎల్లయ్య గారిని సూరారం లోని వారి ఇంటిలో కలిసి వారికి విరాళాల రూపంలో సేకరించిన 15,050 రూపాయల ఆర్థికసాయం అందజేస్తున్న ఎన్. వి.రామ్ కుమార్, ముద్దాపురం సురేష్ గౌడ్, వెంకటయ్య(ముషీరాబాద్ డిపో), మహమ్మద్ ఖలీల్(హయత్ నగర్2) గార్లు. ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు శ్రీఎల్లయ్య గారు మరియు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు



కరీంనగర్ రీజియన్‌లోని శనిగరం వద్ద ప్రమాదానికి గురైన మంథని డిపో బస్సు డ్రైవర్ ఎం. శ్రీనివాస్ E323250 డ్రైవర్ గారికి అవసరమైన O నెగెటీవ్ రక్తాన్ని అందజేసిన కండక్టర్ అంజిరెడ్డి.



ఆలిండియా స్థాయిలో **IASS PG (MEDICINE)** 2వ ర్యాంకు సాధించిన కుమారి మౌనిక తండ్రి కె.ఎం.లింగం (కండక్టర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ షాద్‌నగర్ డిపో కోశాధికారి) అభినందిస్తున్న మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ శ్రీమతి వి.శ్రీదేవి, డిప్యూటీ ఆర్.ఎం.(ఓ) శ్రీ లక్ష్మీధర్, అకౌంట్స్ ఆఫీసర్ కె.గంగాధర్, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి



కుమారి మౌనిక, తల్లిదండ్రులు సరిత, లింగంలను అభినందిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభాకర్, మహబూబ్‌నగర్ రీజియన్ నాయకులు రవీందర్‌రెడ్డి, ఎన్.పండరీ, షాద్‌నగర్ డిపో కార్యదర్శి వెంకట్

పదవ తరగతిలో
9.8 GPAతో
ప్రతిభ కనబర్చిన
మంథని డిపో
కండక్టర్ రాపెల్లి
రాజయ్య కుమారుడు
రాపెల్లి రాహుల్



ఇంటర్మీడియట్‌లో
991
మార్కులతో
ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ
సిబ్బంది సుదర్శన్
కుమార్తె దీప్తిశ్రీ



రెక్కల కష్టం



షావుకారు తను ఎదురుగా నిలబడిన ధర్మయ్యతో "తొందరపడకు ధర్మయ్య, నేను కావాలంటే ఇంకో సంవత్సరం ఆగుతాను. బాకీ తీర్చే ఆలోచన చేయద్దుగాని మీ కుటుంబాన్ని వీధిన పడేసిన పాపం నాకొద్దు" అంటాడు. ఆ మాటలకు ధర్మయ్య "షావుకారు గారూ.. అలా అనుకోవద్దు. నాకు అవసరమైనప్పుడల్లా లేదు అనకుండా, ముందు బాకీ గురించి గానీ, వడ్డీ గురించి గానీ అడగకుండా డబ్బు ఇచ్చారు. పిల్ల పెళ్ళికి పొలం అమ్మిన డబ్బులు చాలకపోతే అప్పటికప్పుడు నేను అడిగిన లక్ష రూపాయలు ఇచ్చారు. ఉన్న ఎకరంన్నర పొలంలో వానలు పడక, పంటలు సరిగ్గా పండక, పెట్టుబడి డబ్బులు కూడా రాకపోవడంతో, మీకు వడ్డీ కట్టలేదు సరి కదా, కూతురు అల్లుడు రాకపోకలని, మొదటి పండక్కి అల్లుడికి బంగారం అని, ఇంట్లో ఖర్చులు అని, సారె అని మళ్లీ మీ దగ్గర అప్పు చేశాను. పిల్ల పురుడని బారసాలని మళ్ళీ అప్పు. ఈ మూడేళ్లలో పొలం మీద ఆదాయం లేకపోవడంతో మీ దగ్గర అప్పులు చేస్తూనే ఉన్నాను తప్ప ఒక్కసారి కూడా వడ్డీ కూడా కట్టలేదు. మీరు మంచితనంతో నామీద అభిమానంతో ఎప్పుడూ నన్ను ఒత్తిడి చేయలేదు. ఇవాళ్టే కదా అడిగారు. నేను కూడా ఆ మంచితనాన్ని నిలబెట్టుకోవాలి కదా. నాకున్నది ఎకరంన్నర పొలం, ఇల్లు, ఇంటి వెనకాల పశువులు కట్టే స్థలం.

పొలం అమ్మేస్తే జీవనాధారం ఉండదు. ఇంటి వెనకాల స్థలం అమ్ముదామంటే మా తాత బతికున్నంత కాలం "ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ స్థలం మాత్రం అమ్మకు ఎవరికీ ఇవ్వకు. ఈ స్థలం నీ పాలిట లక్ష్మి. కావాలంటే ఇల్లు పొలం అమ్ముకో. నీ ఆడబిడ్డలకు కట్నంగా ఇచ్చేసుకో. ఈ స్థలం మాత్రం నువ్వే అట్టి పెట్టుకో" అని ఎప్పుడూ చెబుతూనే ఉండేవాడు. అందుకే ఇల్లు అమ్మాలని నిర్ణయించుకున్నా. మీరే ఇల్లు కొనుక్కుంటే సంతోషం. లేదా ఏదో ఒక రకంగా ఇల్లు అమ్ముడయ్యే ఉపాయం ఆలోచించి పుణ్యం కట్టుకోండి. మేం వీధిని పడతామని మీరు బెంగ పెట్టుకోకండి. పొలంలో పశువుల్ని కట్టి, ఇంటి వెనకాల ఉన్న స్థలంలో చిన్న ఇల్లు వేసుకుంటాను. పిల్లవాడు చాలా తెలివైనవాడు చదువుకుంటానంటున్నాడు. ఎలాగోలా వాడిని చదివిస్తే వాడి బతుకు తెరువు వాడే చూసుకుంటాడు. చిన్నపిల్లలకి ఆ మిగిలిన ఎకరంనర పొలం అమ్మయినా పెళ్లి చేస్తాను. భయమేం లేదు. నేను బాగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నాను. ఇల్లు అమ్ముడు అయ్యేటట్లు చూడండి" అని కచ్చితంగా చెప్పేసి నమస్కరించి వెనక్కి తిరిగి భుజంపై కండువా దులుపుకుంటూ వెళ్లిపోయాడు ధర్మయ్య.

ధర్మయ్య వెళ్ళిన వైపే చూస్తూ ఒక నిట్టూర్పు వదిలాడు షావుకారు. ఆపూటే షావుకారు ఆ ఊర్లో పెద్ద మనుషులకు కూడా ఒక మాట చెప్తే మంచిదని, వారి దగ్గరికి వెళ్లి విషయం చెప్పాడు. వారంతా మర్నాడు సాయంత్రం సమావేశమయ్యారు. వారిలో పెద్దవాడు డబ్బు కలవాడు అయిన రామిరెడ్డి "మన ధర్మయ్య ఎంత మంచివాడు .. కల్లాకపటం తెలియనివాడు. వాడికి పాపం పదేళ్ళలోపే వాళ్ళ అమ్మ చచ్చిపోయింది. వాళ్ళ నాన్న కూడా మరో రెండేళ్లలో పోయాడు. ఉన్న ఒక్క తాతే ధర్మయ్యను వాడి చెల్లి పార్వతమ్మను పెంచి పెద్ద చేశాడు. తాత కష్టం చూసి తాత వెనక చిన్నప్పటినుండే పొలం వెళ్లేవాడు. పట్టుమని 18 ఏళ్లు కూడా రాకుండానే ఇంటి బాధ్యతను నెత్తి మీద వేసుకున్నాడు. బాధ్యతగా చెల్లికి పెళ్లి చేశాడు. తండ్రి స్నేహితుడి కూతుర్ని కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నాడు. ముగ్గురు పిల్లలతో ముచ్చటైన కుటుంబం. ఎప్పుడూ ధర్మయ్య గురించి మంచిగా వినటమే కానీ, చిన్న చెడుమాట కూడా నేను వినలేదు. ఊళ్లో ఎవరికి కష్టమొచ్చినా సహాయానికి ముందుంటాడు. చాలా మంచివాడు. అలాంటి ధర్మయ్యకి ఇల్లమ్ముకోవాల్సిన పరిస్థితి ఏమిటో?" అన్నాడు.

ఆ మాటలు విన్న మిగిలిన వాళ్లంతా కూడా "అవును నిజం. ధర్మానికి రావాల్సిన కష్టం కాదు ఇది" అన్నారు.

అందరూ బాగా ఆలోచించి ఇంటికి న్యాయమైన ధరను నిర్ణయించి, ధర్మయ్యకి కబురు చేసి ఆ ధర చెప్పారు. ఆ ధరకి ధర్మయ్య అంగీకరించడంతో షావుకారే ఇంటిని కొనటానికి ఒప్పుకున్నాడు. నిర్ణయించిన ధర ప్రకారం షావుకారు అప్పు వడ్డీతో సహా తీరిపోగా ఇంకా పాతికవేలు ధర్మయ్య చేతికి వచ్చాయి.

ధర్మయ్య డబ్బులు తీసుకుని షావుకారుతో "అయ్యా నేను వెనక ఇల్లు కట్టుకునే వరకు ఆ ఇంట్లోనే ఉండటానికి అనుమతి ఇవ్వండి" అని అడగటంతో అక్కడి వారందరి కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

షావుకారు ముందుకొచ్చి "ధర్మయ్య%లల% నీ ఇల్లు పూర్తయ్యే వరకు నువ్వు ఆ ఇంట్లోనే ఉండు. నాకు కంగారు ఏమీ లేదు" అని చెప్పాడు. అప్పు పూర్తిగా తీరిపోవటంతో తేలికపడిన మనసుతో ఇంటికి చేరి విషయం చెప్పాడు ధర్మయ్య. భార్య, పిల్లలు ఇంటిని విడిచిపెట్టాలని బాధపడి, ఒక్కసారి ఆప్యాయంగా ఇంటిని చూసుకున్నారు. కానీ ధర్మయ్య బాధపడతాడని పైకి ఏమీ చెప్పలేదు.

మర్నాడు ఉదయం నిద్రలేచి పొలం దగ్గర పక్క రైతు సహాయంతో పశువుల కోసం ఒక పాక వేసి పశువుల్ని అందులోకి మార్చాడు. ఖాళీ అయిన పశువులు కట్టే స్థలాన్ని ఒక్కసారి పరిశీలించి చూసాడు ధర్మయ్య. ఆ స్థలం కొద్దిగా ఎగుడు దిగుడుగా ఉంది. గేదెల్ని కట్టడంతో పేడ గడ్డితో చిరాగ్గా ఉంది. దాంతో భుజంపై ఉన్న కండువా నడుముకి కట్టుకుని పనిలోకి దిగాడు ధర్మయ్య. ఆ స్థలమంతా శుభ్రం చేసి గేదెలు కట్టడానికి నాటిన రాడ్లను పీకేసి అంతా చదును చేశాడు. మర్నాడు ఇల్లు కట్టే వాళ్ళని తీసుకొచ్చి చూపించాడు. వాళ్లు స్థలం చూసి ఇంటి నమూనాని సున్నంతో వేశారు. మంచి రోజు చూసి పని మొదలుపెట్టారు.

పని మొదలయ్యింది. పునాదులు తవ్వుతుండగా గునపానికి ఏదో తగిలి 'కంగు'మని శబ్దం వచ్చింది. అక్కడ పనిచేస్తున్న వారంతా ఒక్కసారి పని ఆపి ఆ శబ్దం వచ్చిన వైపు చూశారు. ఏంటా అని. మళ్లీ తవ్వగా మళ్లీ అదే శబ్దం. దాంతో అందరూ పని ఆపి ఆ శబ్దం వచ్చిన చోటికి వచ్చారు. ధర్మయ్య కూడా ఆత్రంగా అక్కడికి వచ్చాడు.

అంతా కలిసి జాగ్రత్తగా తవ్వగా కింద ఒక ఇత్తడి బిందె కనబడింది. దాన్ని జాగ్రత్తగా బయటికి తీశారు. దానిమీద ఒక మూత పెట్టి ఉంది ఆ మూత చేతులు వణుకుతుండగా తీశాడు ధర్మయ్య. అందులో నగలు. చాలా బంగారు నగలు, కొన్ని వెండివి ఉన్నాయి.

అవి చూసి ఆశ్చర్యపోయారు అందరూ. ఈలోగా ధర్మయ్య ఇంట్లో వాళ్ళు అక్కడికి వచ్చారు. ఇరుగుపొరుగు వాళ్ళు చేరారు. ఆ నోట ఈ నోట విషయం పాకి అందరూ అక్కడికి వచ్చారు. షావుకారు, రామిరెడ్డి ఇంకా పెద్ద మనుషులు కూడా వచ్చారు. ధర్మయ్య బిందెలో ఉన్న నగలు ఒక్కొక్కటే తీసి చూడసాగాడు. అందులో కొన్ని నగలు మాత్రం ఎక్కడో బాగా చూసినట్టు అనిపిస్తోంది ధర్మయ్యకు. కానీ ఎక్కడ చూస్తాడో గుర్తు రావట్లేదు.

అక్కడికి చేరిన జనంలో ఒకరు "ఈ నిధి ప్రభుత్వానికి చెందుతుంది" అన్నారు.

మరొకరు "ఈ నిధి మన గ్రామానికి చెందుతుంది" అన్నారు.

అప్పుడే అక్కడికి వచ్చిన పక్కింట్లో ఉండే కమలమ్మ ముందుకు వచ్చి ఆ ఆభరణాలను చేత్తో పట్టుకుని చూసి "ఇవి ధర్మయ్య తల్లి మారమ్మవి. ఆమె నేను ఒకే సంవత్సరంలో పెళ్లి చేసుకుని పక్కపక్క ఇళ్ళకు కోడళ్లుగా వచ్చాం. ఒకే వయసు వాళ్ళం అవ్వటంతో ఇద్దరం చాలా స్నేహంగా ఉండే వాళ్ళం. నాకు బాగా గుర్తు మారెమ్మ ఎప్పుడూ ఒంటినిండా నగలతో కళకళలాడుతూ లక్ష్మీదేవిలా ఉండేది. ఆమె అత్తవారింటికి వచ్చేటప్పుడు ఏడు వారాల నగలతో వచ్చింది. తర్వాత కూడా పుట్టింటి వారు, అత్తవారింటి వారు కూడా కొన్ని నగలు చేయించారు. నాకు బాగా గుర్తు ఇవి కచ్చితంగా ధర్మయ్య వాళ్ళ అమ్మ నగలే" అని చెప్పి జనాల్లో ఉన్న వెనక వీధిలో ఉండే 'గంగమ్మని' గంగా నువ్వు వచ్చి చూడు, నీకు మారెమ్మ బాగా తెలుసు కదా" అని పిలిచి ఆమె వచ్చి చూసేలోపు జనాలతో "మా పెళ్లయిన 7, 8 ఏళ్లకు అనుకుంటా..... అప్పట్లో ఓ దొంగల ముఠా ఇళ్లను కొల్లగొడుతూ ఊళ్ళ వెంట తిరుగుతూ ఉండేది. ఈ ఊళ్లో కూడా రెడ్డిగారి ఇంట్లో, కరణం గారింట్లో దోచుకుపోయారు. దాంతో భయపడి అప్పట్లో మేము బంగారం వెండి వంటి విలువైన వస్తువులని అటక మీద పాత సామాన్ల కింద దాచాం. బహుశా అలాగే ధర్మయ్య వాళ్ళ అమ్మానాన్న ఇక్కడ దాచి ఉంటారు" అని చెప్పింది.

నగలు చూసిన గంగమ్మ "అవును, మేం మా బంగారం, వెండి, డబ్బులు ఇంట్లోనే ఓ మూల గొయ్యి తీసి దాచాం. ఈ నగలన్నీ మారెమ్మవే" అని చెప్పింది.

రామిరెడ్డి ముందుకు వచ్చి ఇంకా ఊళ్లో పెద్దవాళ్లైన ఆడవాళ్ళకి ఆ నగలు చూపించి విచారించాడు. ఈలోగా ధర్మయ్య చిన్న కూతురు సీత గబగబా ఇంట్లోకి పరిగెత్తి వాళ్ళ నాన్నమ్మ తాతయ్యల ఫోటో తెచ్చింది. రామిరెడ్డి ఆ ఫొటో తీసుకుని అందులో ఉన్న నగలను పరిశీలించి చూడగా దొరికిన నగల్లో కొన్ని సరిగ్గా అలానే ఉండటంతో, అవి ధర్మయ్య తల్లివే అని నిర్ణయించేసాడు.

షావుకారు, రామిరెడ్డి పూనుకొని ఫొటోలో ఉన్న నగలు, కొన్ని వజ్రాల నగలు ధర్మయ్యకి తల్లి గుర్తుగా ఉంచుకోమని ఇచ్చి, మిగిలిన నగలు అమ్మించి వచ్చిన డబ్బుతో, ధర్మయ్య అమ్మిన పొలం ఇల్లు మళ్లీ తిరిగి ఇప్పించారు.

ధర్మయ్య తనకిచ్చిన నగలను రామిరెడ్డికే తిరిగి ఇచ్చేస్తూ "మా అమ్మ సరైన వైద్యం అందక చనిపోయింది. ఇప్పటికీ మన ఊరిలో ఆసుపత్రి లేదు. మా అమ్మ లాంటి అమ్మలు చనిపోకుండా ఈ నగలను అమ్మి ఒక ఆసుపత్రి కట్టించండి. మా అమ్మ ఎప్పుడు నా మనసులోనే ఉంటుంది. ఈ నగలు నాకు అవసరం లేదు. నా పిల్లలకి నా రెక్కల కష్టం చాలు" అని చెప్పాడు. ఆ మాటలు విన్న రామిరెడ్డి "నీ మంచితనమే నిన్ను రక్షిస్తోంది" అని ఆస్పత్రి ఎక్కడ కడితే బాగుంటుందా అని ఆలోచిస్తూ బయటకు అడుగులు వేశాడు.

- శశి, 9553809850



PF హయ్యర్ పెన్షన్ స్కీముపై మహబూబ్‌నగర్ రీజియన్‌లోని అచ్చంపేట డిపోలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో SWF రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెన్షన్ స్కీమ్ పూర్వాపరాలు, పెన్షన్ పెంచటంలో కేంద్రంలోని BJP ప్రభుత్వ వైఖరిని ఆయన వివరించారు.

ఈ సదస్సుకు SWF మహబూబ్‌నగర్ రీజియన్ ఉపాధ్యక్షులు ఎస్. వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, గోపాల్, చంద్రు తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీలో రిటైరైన కార్మికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రమాదరహితవారోత్సవాలు



తాతోలు దుర్గాచారి.
ఎ.డి.సి., టి.జి.ఆర్టీసీ,
భద్రాచలం డిపో.
సెల్ : 7382856610

అనంత దూరాలను సైతం...
అలవోకగా అనుసందానిస్తూ,
ఎల్లవేళలా... వాడవాడలా... పయనిస్తూ,
తొలిపొద్దుపొడుపులా... ఎరుపెక్కిన సూరీడులా...
పల్లెపల్లెనూ పలకరించేది...
ఆబాల గోపాలాన్ని ఆసందంగా మేల్కొలిపేది మన ఎర్రబస్సు!
కాలంతో పోటీపడుతూ...
నిత్యం ప్రజలకు ప్రయాణసౌకర్యం కల్పిస్తూ...
అనునిత్యం ప్రగతిగామిగా పురోగమించే పెన్నిధి...
అందరి ఆత్మీయ సన్నిధి... రవాణా వారధి - మన ఆర్టీసీ!!
పోటీ ప్రపంచంలో... అలుపెరుగక అనుగమిస్తూ...
ప్రయాణ దేవుళ్ళకు సకల సేవలందిస్తూ.
జన జాగృతియే కాదు జాతీయ సమైక్యతనూ సాధిస్తూ..
అద్వితీయంగా సాగిపోయేదే మన ప్రగతి చక్రం!!!
అందరూ గర్వించేలా... 'ప్రపంచ రికార్డు' సాధించి...
ఎనభై రెండు వసంతాల రవాణా ప్రస్థానాన్ని సాగించిన
అతిపెద్ద ప్రయాణ సేవా సంస్థ - మన రోడ్డు రవాణా సంస్థ
రోజురోజుకీ పెరుగుతున్న రవాణా రద్దీలో...
జరుగుతున్న ప్రమాదాలు ఎన్నో... ఎన్నెన్నో...
అందరి క్షేమం కోరుతూ... ప్రమాదాల నివారణకై
ఆర్టీసీలో జరిపే ప్రయోజనకర ఉత్సవాలు
"ప్రమాద రహిత వారోత్సవాలు"
పెరిగిపోయే రద్దీతో... తరిగిపోయే...
జాగ్రత్తలతో...
సమయాభావంతో... సతమతమౌతున్నా...
అత్యంత నైపుణ్యంతో నడిపే సాధకుడు -
మన రథసారథి!
అందరూ ఆప్యాయంగా పిలిచే ఆర్టీసీ డ్రైవర్ -
"అభినవ పార్థసారథి"!
క్షేమంగా వెళ్ళి- లాభంగా రావాలనీ...
ఆర్టీసీ ప్రగతిని... దేశ ప్రతిష్టను 'సుసంపన్నమైన'
బాటలో తేవాలని
ఆకాంక్షిస్తూ "ప్రమాదరహిత వారోత్సవాల"
శుభాకాంక్షలందిస్తూ...

ధన్యవాదములతో...

ప్రశ్న



- వి.ఆర్. తూములూరి

వాడు...
ప్రశ్నను

అడ్డగించాడు
బెదిరించాడు
కొట్టాడు

ఖైదు చేశాడు
చివరకు చంపాడు
ఆపై పాతి పెట్టాడు

అయినా....
ప్రశ్న మళ్లీ మొలకెత్తింది

ఎన్నికలైపోయిన తర్వాత దేశమంతా ఎలాగుంటుంది?



- కె.ఎన్.వై.పతంజలి
(29-03-1952
11-03-2009)

ఎన్నికలైపోయిన తర్వాత దేశమంతా ఎలాగుంటుంది?
దగా పడిన ఒక ఆదకూతురిలాగా వుంటుంది!
దొంగ నవ్వుల బ్రోకర్ని నమ్మేసి అమాయకంగా
రైలెక్కిపోయిన పలైటూరి పిచ్చి పిల్లలాగా ఉంటుంది దేశం.
ఎన్నికలు పూర్తి అయిపోయిన తర్వాత దేశం ఎలాగుంటుంది?
చిరిగిపోయిన ప్రచార పత్రాల గుట్టలాగుంటుంది.
ఎన్నికలైపోయినాక ఏమౌతుంది?
మనకి భోజనం లేదని గుర్తుకొస్తుంది.
మనకి ఉపాధి లేదని, మనకి దిక్కూ, దివాణం లేదని,
మనకి తెరువూ, తీరూ లేదని మళ్లీ గుర్తుకొస్తుంది.
మన ఇంట పుట్టిన దోమైనా, పరాయింట పుట్టిన జలగైనా
మన రక్తం పీల్చే బతుకుతాయని స్పష్టపడుతుంది.
తెలిసి తెలిసీ అయిదేళ్లకోసారి జీవితాంతం
మోసపోవడం గూర్చి ఏడుపొస్తుంది.
మనమీద మనకి కొంచెం అనహ్యం వేస్తుంది.
మన బుద్ధి గడ్డి తింటున్నాదని తెలిసి సిగ్గేస్తుంది.
ఎన్నికల పతాకాలు విప్పేసిన తర్వాత, గుడారాలు పీకేసిన తర్వాత,
పట్టాభిషేక మహోత్సవం ముగిసిన తర్వాత
తుషాకీ ఇంకా మనకేసే గురి పెట్టి ఉందని తెలుస్తుంది.
మన ఓటే మనల్ని కాటేసిందని తేలుస్తుంది.


















IRTWF


CITU
AIRTWF
TSRTC స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్
(CITU & AIRTWF)



TELANGANA RTC KARMIKUDU (Monthly) Date of Publication 31-7-2024 Date of Posting: 03-08-2024. RNI No.TELTEL/2015/62762, Reg. No.L1/HQ/SD/519/2022-2024



వి.రాములు SWF వ్యవస్థాపక రాష్ట్ర కార్యదర్శి

మరియు **కుటుంబ సభ్యులు**

Printed and Published by V Sreenivas Rao on behalf of TSRTC STAFF & WORKERS FEDERATION, Printed at M/s. Prajasakti Daily Printing Press, # 21/1, MH Bhavan, Near RTC Kalyana Mandapam, Azamabad, Hyderabad-500020, Telangana State and Published from H.No. 1-7-130/5, NPR Bhavan, Zamistanpur, Musheerabad, Hyderabad - 500020, Telangana State, and owned by TSRTC STAFF & WORKERS FEDERATION, Editor: V. Sreenivas Rao, RNI Regd.No.TELTEL/2015/62762, e mail: rtckarmikudu2022@gmail.com, Ph. 040-27611974, Fax 040-27636769